17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
## అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 19 ఫిబ్రవరి 2024 | పేజీలు 11

➤ అభివృద్ధి చేసిన వైసిపి ప్రభుత్వానికి, డ్రామాలు ఆడే చంద్రబాబుకు మధ్య యుద్ధం

➤ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు మార్క్ ఎక్కడైనా ఉందా?



- 57 నెలల వైసీపీ పాలనలో 125 బటన్ నొక్కి రూ. 2.55 లక్షల కోట్లు ప్రజల ఖాతాల్లోకి జమ చేశాం
- మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి , సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించాలి
- రాప్తాడు సిద్ధం సభలో వైసీపీ నాయకులు, కార్యకర్తలకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు

2024 లో రాష్ట్రంలో జరిగేది ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలు కాదని, అభివృద్ధి చేసిన వైసీపీ ప్రభుత్వానికి, అధికారం కోసం మోసాలు, డ్రామాలు ఆడే చంద్రబాబు నాయుడుకు మధ్య యుద్ధమని వైఎస్ఆర్ పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## రాబోయేవి ఎన్నికలు కాదు..
# యుద్ధమే!!



**అనంతపురం రూరల్, మేజర్ న్యూస్**

రాప్తాడు మండల కేంద్రం సమీపంలోని సిద్ధం సభ ఆదివారం నిర్వహించారు. ఈ సభకు రాయలసీమ జిల్లాల వ్యాప్తంగా లక్షలాదిమంది వైసీపీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సభలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మాట ఇచ్చి నిలబెట్టుకున్న వైసీపీ ప్రభుత్వానికి, మాటతప్పటమే ఆలవాటుగా ఉన్న పెత్తందారులకు,విశ్వసనీయతకు,వంచనకు మధ్య ఎన్నికల యుద్ధానికి పేదవారి పక్షాన నిలబడటానికి మీరంత సిద్ధమేనా అంటూ వైసీపీ శ్రేణుల్లో జోష్ నింపారు.

14 సంవత్సరాలు సీఎంగా పరిపాలించిన చంద్రబాబు పేరు చెబితే రైతులకు, అక్క చెల్లెమ్మలకు, విద్యార్థులకు, అవ్వ తాతలకు గుర్తుకు వచ్చే ఒక్క పథకమైనా ఉందా అంటూ దుయ్యబట్టారు.ప్రజల ఆరోగ్యం కోసం కనీసం ఒక్క మంచి పనైనా చేయలేక పోయారంటూ టీడీపీ నేతలపై విమర్శనాస్త్రాలు సంధించారు.

బాబు పేరు చెబితే రాష్ట్రంలో ఒక్క గ్రామంలో కూడా పరిపాలన వ్యవస్థ సరిగా కనిపించదన్నారు. పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు బాగు పడిన దాఖలాలు లేవని ఏకరువు పెట్టారు. 1995,1999,2014 మూడు దఫాలుగా 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పరిపాలించిన చంద్ర బాబు మార్క్ కుప్పం నుంచి ఇచ్చాపురం వరకు ఏ గ్రామంలోనూ కనబడలేదని విమర్శించారు.బాబు పేరు చెబితే సామాజిక న్యాయం అనే పదం గుర్తుకే రాదని కేవలం ఎన్నికల సమయంలో మేనిఫెస్టో తయారు చేయడం ప్రజలను మోసం చేయటమే చంద్ర బాబుకు ఆనవాయితీగా మారిందన్నారు. గతంలో తెలుగు దేశం పార్టీ తరపున ఇచ్చిన మేనిఫెస్టోలో కనీసం 10 శాతమైన అమలు చేయలేదని మండి పడ్డారు.మరోసారి అలాంటి అబద్ధాలు, మోసాలతో చంద్ర బాబు ప్రజల్లోకి వస్తున్నాడని రాష్ట్ర ప్రజలు నమ్మరని ఎద్దేవా చేశారు. చంద్రబాబు వంచన భరించలేక ఐదేళ్ల క్రితం ప్రజలంతా

మిగతా 2లో

## ఇసుక రీచ్‌లకు
# అనుమతులు లేవు
**- జేసీ ప్రభాకర్ రెడ్డి**

**- అనుమతులు ఉంటే చూపండి అధికారులకు ప్రశ్న**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** ఇసుక రిచ్ లకు పర్యావరణ అనుమతులు లేవని తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన తన నివాసంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాయలసీమలోని ఇసుక రీచ్ లకు పర్యావరణ శాఖ అనుమతులు లేవని అన్నారు. అక్రమంగా ఇష్టానుసారంగా మిషన్లు ఏర్పాటుచేసి ఇసుక తరలిస్తున్నారని అన్నారు. దీనివల్ల భూగర్భ జల వనరులు దెబ్బతిని రైతులు నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక రీచ్ లలో జరుగుతున్నది ఎంత అవినీతి అని అధికారుల సహకారంతోనే ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇసుక రవాణాకు అనుమతులుంటే అధికారులు తెలపాలన్నారు.ఇలాగేఅక్రమ రవాణా కొనసాగితే కార్యకర్తలతో కలిసి తాసిల్దార్ కార్యాలయం ముందు బేటా ఇస్తామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవాలన్నారు.






బీహార్‌లో ఏర్పాటు చేసిన కార్యాలయం

# ఘరానా మోసం!

డబ్బులు డిపాజిట్ చేయండి.. రోజువారి డబ్బులు సంపాదించండి అంటూ ఎర | మొత్తం వ్యవహారం ఆన్లైన్‌లో | అధికారులు పోలీసులు కూడా బాధితులే

**రాయలసీమ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున మోసపోయిన వైనం**

**అనంతపురం, మేజర్ న్యూస్**

ఆకర్షణీయమైన మాటలతో, పెద్ద ఎత్తున మోసపోయి బాధితులు లబోదిబో అంటున్నారు. ఉమ్మడి రాయలసీమ జిల్లాలలో వేల సంఖ్యలో బాధితులు తమ ఖాతాల నుంచి డబ్బులను వేసి ప్రస్తుతం నోరేళ్ల పెడుతున్నారు. ఈ వ్యవహారం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. అత్యంత తెలివిగా బాధితుల ఆలోచన తీరునే మార్చి వేసే దిశగా కొత్త వరవడికి ఈ నేరగాళ్లు శ్రీకారం చుట్టారు. రెడ్ రాక్ పవర్ లిమిటెడ్ అనే ఓ సంస్థ ఆన్లైన్ లో డబ్బులు జమ చేస్తే రోజువారీగా కొంత మొత్తాన్ని మీకు జమ చేస్తామంటూ ఒక లింకును పంపుతారు. దానిని ఆసరాగా చేసుకుని కొంత మొత్తాన్ని అందులో జమా చేయగా దానికి సంబంధించిన మరో ఖాతాను తెరవమని సూచన చేస్తారు.

మిగతా 4లో

# సిద్ధం సభకు భారీ జన సమీకరణ..

## పోటాపోటీగా విందులు ఏర్పాటు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండలంలో జగన్ నిర్వహించిన రాప్తాడులో సిద్ధం అనే కార్యక్రమానికి మండల ప్రజలు భారీగా పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఆదివారం ఇద్దరూ వైసీపీ సీనియర్ నాయకులు పోటాపోటీగా విందులు ఏర్పాటు చేశారు. ప్రజలు భారీగా సమీకరణ కార్యక్రమానికి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ ప్రైవేట్ స్కూళ్లలో బస్సులను ఏర్పాటు చేయడంతో జగన్ అభిమానంతో ప్రజలు పాల్గొని రాప్తాల్లోని నిర్వహించిన సభకు తరలి వెళ్లారు. మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు తన నివాసం వద్ద కార్యకర్తలకు విందును ఏర్పాటు చేశారు. అనంతరం సీనియర్ నాయకుడు బాలా రమేష్ బాబు ఆయన నివాసం వద్ద కూడా విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రజలను వివిధ బస్సుల్లో సభకు తరలించారు. ఈ కార్యక్రమంలో బొంబాయి రమేష్ నాయుడు తన అనుచరులతో, బాల రమేష్ నాయుడు అనుచరులతో తరలి వెళ్లారు.

## స్టార్ హాస్పిటల్, ప్యారడైస్ స్కూల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని ప్యారడైజ్ హైస్కూల్లో ఆదివారం స్టార్ హాస్పిటల్ పేరడైజ్ స్కూల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను ప్యారడైజ్ స్టార్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నాగేంద్ర దాస్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా 150 మంది రోగులకు బివి, షుగర్ తో పాటు వివిధ జబ్బులు ఉన్నవారికి వైద్య పరీక్షలను డాక్టర్ రాజకుమార్ నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## మై హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద స్కూల్లో ఆదివారం మై హెల్ప్ యు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. ఇందుకు కర్నూల్ శాంతి రామన్ హాస్పిటల్ వారి వైద్యులు డాక్టర్ రమేష్ చంద్ర శేఖర్, వెంకట్ రాముడు వైద్యులచే ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 109 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్కు కొద్ది మందిని ఎంపిక చేశారు. మిగతా వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మై హెల్ప్ యు ఫౌండేషన్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, చిన్నమయ్య, ఆంజనేయులు, సుధాకర్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి పై దాడి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన అవినాష్ అనే ఎనిమిదవ తరగతి విద్యార్థి పై అదే కాలానికి చెందిన శంకర్ అనే యువకుడు దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి అంబేద్కర్ కాలనీకి చెందిన అవినాష్ ఆదివారం కావడంతో తన స్నేహితులతో కలిసి ఆడుకునేందుకు వెళ్లాడు. దీంతో అతనిని అడ్డగించిన శంకర్ ఒక్కసారిగా గాజు సీసాతో గుండెల పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అతను ఆకతాయిగా తిరుగుతూ వీధిలోని వారి అందరిపై కూడా తరచూ గొడవలకు దిగుతూ ఉంటాడని ఈరోజు ఈ చిన్న విచక్షణ రహితంగా గుండెలపై గాజు సీసాతో దాడి చేయడం దుర్మార్గమని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. గాయాలపాలైన చిన్నారిని అనంత పురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యక్తి ఆత్మహత్య



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** లకరంలోని ఆరవ రోడ్డుకు చెందిన ఖమ్రుద్దిన్ (45) అనే బేల్దారి ఆదివారం సాయంత్రం తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపం చెందిన అతను ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు అనంతపురం ఆసుపత్రికి తరలించారు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విగ్రహ ప్రతిష్టకు దండు శ్రీనివాసులు రూ.10 వేలు విరాళం



**శింగనమల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మట్లగోంది గ్రామంలో రామయ్య తాత దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆలయ కమిటీ పూజారి సుంకి రెడ్డి కి ఆదివారం రూ.10,000 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.నాగేంద్ర, దాసరి వెంకటరమణ, నారాయణస్వామి, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేత అమిలినేని సురేంద్రబాబు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం నేత అమలినేని సురేంద్రబాబు కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని బ్రహ్మయ్య గుడి దగ్గర కుందుర్తి రోడ్డులో టిడిపి కార్యాలయం మరియు నివాసగృహం ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలకు తన వంతు ప్రజాసేవ చేయాలని తలంపుతో కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అమలనేని సురేంద్రబాబు కు సానుకూల సంకేతాలు ఇవ్వడంతో ఇక్కడే స్థానికంగా ఉండేందుకు స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవాలని ఇక్కడ ప్రజాసేవకు అంకితం అవ్వాలని సురేంద్రబాబు భావిస్తున్నారు. ఈ ప్రజాసేవలో భాగంగా పట్టణంలోని బ్రహ్మయ్య గుడి సమీపంలో కుందుర్తి రోడ్డులో తన తన నివాస గృహ



ప్రాంతంలో ఆదివారం నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం అన్న దాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఆకలి తీర్చేందుకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని ప్రజలు నిరుపేదలు పార్టీ అభిమానులు ఈ అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారంలో రెండు మూడు రోజులు నాన్ వెజ్ భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమం పట్ల ప్రజలు పార్టీ అభిమానులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# సిద్ధం సభకు మేము సైతం అంటున్న కార్యకర్తలు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు జగన్మోహన్ రెడ్డి ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడు లో జరిగే సిద్ధం మీటింగ్కు వస్తున్నందుకు గాను గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యుడు వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పామిడి మండలంలో ప్రతి గ్రామం నుండి భారీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధం సభకు మేము సైతం అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలే 2024లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరల అధికారంలోకి రాబోతుందన్నారు. అంతేగాక పామిడి మండలంలో ఎద్దులపల్లి, పాలెం తండా, కండ్లపల్లి, వంక రాజు కాలువ పెద్ద ఎత్తున కార్యకర్తలు పామిడి మండల ఇంచార్జ్ జానకిరామ్ రెడ్డి, ప్రజానాయకుడు చెన్నకేశవరెడ్డి దగ్గరికి వచ్చి జై జగన్ జై వైవిఆర్ జై వైవిఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంతేగాక ఈ మండలంలో ప్రతి ఒక్కరికి ఏ ఆపద వచ్చిందన్న ముందుగా ఉండే నాయకుడు కత్రిమల చెన్నకేశవరెడ్డి అని నినాదాలు చేసుకుంటూ జై వైయస్సార్ జై జై వైయస్సార్ అంటూ భారీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# టిడిపిలోకి పలువురు చేరిక

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు జితేంద్ర గౌడ్ క్యాంపు కార్యాలయం నందు ఆదివారం పామిడి మం డలం కత్తిరిమల గ్రామంలో వాల్మీకి సోదరులు మరి కొంతమంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 2024లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్తలు సైనికుల పని చేస్తామన్నారు. ఎందుకంటే గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఆర్ జితేందర్ గౌడ్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎంతో మంది బీసీ ఎస్టీ మైనార్టీలకు మంచి జరిగింది. మరల మనమందరం మన రాష్ట్రం బాగుపడాలంటే కలిసికట్టుగా పని చేయాలని ఉద్దేశం తోనే పార్టీలో చేరామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేష్, పాలెం నారాయణ స్వామి, ఆదినారాయణ, రామకృష్ణ, వడ్డే శివ, మూడో వార్డు సూరి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# రాబోయేవి ఎన్నికలు కాదు..యుద్ధమే!!

మొదటి పేజీ తరువాయి

ఒక్కటై చొక్క మడతేసి బాబు కుర్చీని మడిచి వారిని పార్టీని శాసనసభలో 120 నుంచి 23కి తగ్గించారని ఘాటుగా వ్యాఖ్యానించారు.మరోసారి చొక్క మడతపెట్టేందుకు వైసీపీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. చంద్ర బాబు పేరు చెబితే గుర్తుకువచ్చేది వెన్నుపోట్లు,మోసాలు మాత్రమేనని అయితే 57 నెలల్లో వైసీపీ పాలనలోనే జగన్ మార్క్ ప్రభుత్వాన్ని ఇవ్వాగలిగామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలోనూ సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్, ప్రభుత్వ బడులలో నాడు నేడు కార్యక్రమాలు చేపట్టి వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజల ఇండ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. 57 నెలల వైసీపీ పాలనలో 125 సార్లు బటన్ నొక్కి రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి రూ.2.55 లక్షల కోట్లు ఎలాంటి లంచాలు లేకుండా నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేశామని తెలిపారు.వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులను సంక్షేమం పొందిన ప్రతి ఒక్కరు స్టార్ క్యాంపేనర్లుగా ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలన్నారు.మొదటి సారి వైసీపీకి అవకాశం ఇచ్చినందుకు రైతన్నకు రైతు భరోసా ఇచ్చి పగటి పూటే విద్యుత్ ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.రైతన్నలకు చంద్రబాబు బేషరతుగా చేస్తాన్న 87 వేల కోట్ల రుణమాఫిని చేయకుండా మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాన్ ఎప్పుడూ ఇంట్లో ఉండాలని సైకిల్ బయట ఉండాలని టీ గ్లాస్ సింక్ లోనే ఉండాలని వైసీపీ శ్రేణులకు ఎన్నికల గుర్తులను గుర్తు చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయడమంటే పిల్లలు చదివే ఇంగ్లీష మీడియంను రద్దు చేయడమని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయడమంటే తమ పిల్లలను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడమేనన్నారు. చంద్ర బాబును ప్రజలు నమ్మడం లేదని అందుకే పొత్తుల వైపు పరుగులు తీస్తున్నాడన్నారు. ప్రతి పేద వాడు జగన్ ను గుండెల్లో పెట్టుకున్నాడని అందుకే చంద్ర బాబు గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయని ఘాటుగా విమర్శించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశామని రాష్ట్ర ప్రజలు తమ వైపే చూస్తున్నారన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండేందుకు మరోసారి వైసీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎంలు అంజద్ భాష, నారాయణస్వామి, జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , మంత్రి ఉషశ్రీ చరణ్, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకట్రాంరెడ్డి, కేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై వెంకట్రాంరెడ్డి ఎంపిలు రంగయ్య, గోరంట్ల మాధవ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, సమన్వయ కర్తలు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, లక్షలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

# విషపూరిత గడ్డి తిని 62 గొర్రెలు మృతి



విడపనకల్లు, మేజర్ న్యూస్ : విడపనకల్లు మండల కేంద్రంలోని కొట్టాలపల్లి మరియు కరకముక్కల గ్రామ సరిహద్దుల్లో 62 గొర్రెలు విషపూరితమైన జొన్న, ఇగుర్లు తిని మృతి చెందాయి. మరికొన్ని విషయంగా ఉండటంతో సకాలంలో స్పందించి డాక్టర్ నరేష్ కుమార్ టీం వైద్య సేవలు అందిస్తున్నారు. చిన్న నారాయణ నాయక్ కు చెందిన 32 గొర్రెలు మరియు పుల్లయ్యప్ప నాయక్ కు చెందిన 30 గొర్రెలు మృతి చెందినట్లు డాక్టర్ ధ్రువీకరించారు. ఉదరప్పకొండ తండాకు చెందిన గొర్రెలు మేత కోసం కరకు ముక్కల మేత కోసం వచ్చినట్టు, రైతులు సుమారుగా 6 నుంచి 8 లక్షల నష్టం జరిగిందంటూ గొర్రెల యజమానులు వాపోయారు.

# ఫోటోగ్రాఫర్‌పై వైసీపీ మూకల దాడి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :నగర శివారులోని రాప్తాడు సమీపంలో ఆదివారం జరిగిన సిద్ధం సభలో ఫోటోలు తీస్తున్న ఆంధ్రజ్యోతి దినపత్రిక చీఫ్ ఫోటోగ్రాఫర్ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూకలు ముకుమ్మడి దాడికి పాల్పడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన సిద్ధం సభలో ఒక్కసారిగా కట్టెలు రాడ్లు ఇతర వస్తువులతో దాడికి దిగారు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. ఒక్కసారిగా మూకుమ్మడిగా దాడికి దిగడంతో నిస్సహాయ పరిస్థితుల్లో పడిపోయాడు. అతనిని ఇష్టానుసారంగా విచక్షణ మరిచి దాడికి పాల్పడ్డారు. అనంతరం అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్, కెమెరాలు లాక్కొని పారిపోయారు. తీవ్ర గాయాల పాలైన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్య చికిత్సల కోసం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మీడియా ప్రతినిధుల ప దాడిని జర్నలిస్టు సంఘాలు ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

## రెండో రోజు బస్సులు లేక..
# ప్రయాణికుల నిరీక్షణ



బస్సు సర్వీసులు లేక వెలవెలబోయిన ప్రయాణ ప్రాంగణం



బస్సుల కోసం ఉరవకొండ బస్టాండ్‌లో వేచి చూస్తున్న జనం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రెండో రోజు బస్సులు లేకపోవడంతో ప్రయాణికులకు గంటల తరబడి నిరీక్షణ తప్పలేదు. వైకాపా సిద్ధం సభకు ప్రజా రవాణా సంస్థ అధిక సంఖ్యలో సర్వీసులను పంపడంతో ఆదివారం కూడా బస్సుల కోసం జనం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గమ్యస్థానాలు చేరుకునేందుకు ప్రయాణికులు తీవ్రమైన ఇక్కట్లు పడ్డారు. ఉదయం నుంచి రాత్రి వరకు పిల్లాపాపలతో మహిళలు పడ్డ అవస్థలు వర్ణనాతీతం. ప్రయాణ ప్రాంగణం, రోడ్లు పైన గంటల తరబడి జనం నిరీక్షించారు. రోజంతా ఆర్టీసీ ప్రాంగణం బస్సు సర్వీసులు లేక వేల వేల పోయింది. కొన్ని కర్ణాటక సర్వీసులు నడవడంతో, ప్రయాణ ప్రాంగణానికి బస్సులు రాగానే జనం వాటిని ఎక్కేందుకు ఎగబడ్డారు. దీంతో జనం మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని, కనీసం జనం కోసం కొన్ని సర్వేలు నడపాల్సిన ఆర్టీసీ యాజమాన్యం ముఖ్యమంత్రి సభకు భారీ సంఖ్యలో బస్సులను తరలించడం ఏమిటని ప్రయాణికులు ప్రభుత్వంపై మండిపడ్డారు. నియోజకవర్గంలోని నింబగల్, పాల్తూరు, నేరమెట్ల, విడపనకల్, వజ్రకరూర్, గుంతకల్ తదితర గ్రామీణ ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు గత్యంతరం లేక వందల్లో చార్జీలు వెచ్చించి ఆటోలను, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. మూడవరోజు నేడు (సోమవారం) బస్సులు అందుబాటులో ఉండటం గగనమేనని సమాచారం తెలిసిన జనం తమ ప్రయాణాలను వాయిదా వేసుకుని ఇళ్లకు తిరుగు ముఖం పట్టారు. మరికొందరు గంటల కొద్దీ వేచి చూసి తప్పని పరిస్థితుల్లో ఇతర వాహనాల్లో గమ్యస్థానాలకు చేరక తప్పలేదు.

# ఏపీయూడబ్ల్యూజే ఉరవకొండ డివిజన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షుడిగా కె ఆనంద్ రావు... ఉపాధ్యక్షులుగా అబ్దుల్ గఫూర్**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఉరవకొండ డివిజన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం ఏపీయూడబ్ల్యూజే అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అయుబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజనల్ సమావేశానికి జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, సీనియర్ జర్నలిస్ట్ షెక్షావలి పర్యవేక్షణలో రాయదుర్గం డివిజనల్ ప్రచార కార్యదర్శి ఆవుల మనోహర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. సమావేశానికి హాజరైన నియోజకవర్గంలోని ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, కూడేరు, బెలుగుప్ప మండలాలకు చెందిన మెజార్టీ జర్నలిస్టు సభ్యుల ఆమోదం మేరకు నూతన అధ్యక్ష కార్యదర్శులు ఇతర కమిటీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉరవకొండ డివిజనల్ అధ్యక్షులుగా కె.ఆనంద్ రావు (వార్త), ప్రధాన కార్యదర్శిగా బి.నాగరాజు (హెచ్ ఎం టీవీ), గౌరవాధ్యక్షులుగా బాలచంద్ర (ఆంధ్రప్రభ), ఆర్గనైజింగ్ సెక్రటరీగా నరసింహ నాయక్ (10 టీవీ), ఉపాధ్యక్షులుగా అబ్దుల్ గఫూర్ (ఆంధ్రప్రభ), సహాయ కార్యదర్శిగా రాంబాబు (ఆంధ్రజ్యోతి), కోశాధికారిగా అమరేష్ (99 టీవీ) ఎన్నికయ్యారు. వీరితోపాటు కార్యవర్గ సభ్యులుగా సాల్మన్ రాజ్ (వార్త), రఘు (ఆంధ్రప్రభ), సుధాకర్ (మహా న్యూస్), జమీల్ (ఫోకస్ అనంత), ఎర్రి స్వామి (టీవీ 5) ఎన్నికయ్యారు. ఎన్నిక అనంతరం నిర్వహించిన సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అయూబ్ మాట్లాడుతూ ఉరవకొండ డివిజన్లో జర్నలిస్టులకు ఏర్పడే వృత్తిపరమైన సమస్యలను యూనియన్ ఆధ్వర్యంలో పరిష్కరించడానికి నూతన కార్యవర్గం ఐకమత్యంగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం జర్నలిస్టులకు కల్పించే సదుపాయాలు సౌకర్యాలు ప్రతి ఒక్క జర్నలిస్టుకు అందేలా యూనియన్ కృషి చేస్తుందని ఇందుకు జిల్లా యూనియన్ కూడా సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. నేటి సమాజంలో జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాముగా మారిందన్నారు. ప్రతి జర్నలిస్టు హెల్త్ ఇన్సూరెన్స్ స్కీములు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## రేపు కలెక్టరేట్ ఎదుట జేపీసీ ఆధ్వర్యంలో నిరసన



అనంతపూరం క్రైం, మేజర్ న్యూస్: రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఈనెల 20వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యలపై ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు జేఏసీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, కన్వీనర్ చంద్రమోహన్ లు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని ఎన్జీవో హెూం లో ఆదివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. నిరసనను ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల పెన్షనర్ల నాయకులు నేతలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## తెదేపాలో చేరిన దళిత, మైనార్టీ కుటుంబాలు

**పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పయ్యావుల శ్రీనివాసులు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన పలు మైనార్టీ, దళిత కుటుంబాలు తెదేపాలోకి చేరగా, పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు వారిని పార్టీ పసుపు కండువాతో ఆహ్వానించారు. ఆదివారం అనంతపురంలోని పయ్యావుల శ్రీనివాసులు స్వగృహానికి వెళ్లిన వైకాపా కు చెందిన పలువురు దళిత, మైనార్టీ కుటుంబాలు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. వైకాపాకు చెందిన మోమిన్ జిలాన్, లాలూ హుస్సేన్ సాహెబ్, చిన్న లాలు, బడే సాహెబ్, చిన్న కాశీం, శర్మాస్, షాషావలి, ఆతావుల్లా, రోషా, జాఫర్, నవీన్ కుమార్, కిరణ్ కుమార్, లేపాక్షి, రవి, వీరేష్, కరెంటు ఓబులేసు తదితరులను పయ్యావుల శ్రీనివాసులు తేదేపా లోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, చంద్రబాబు న్యాయక త్వాన్ని బలపరుస్తూ తెదేపాలోకి చేరినట్లు వారు తెలిపారు.

## సిద్ధం సభకు తరలిన వైస్సార్సీపీ నాయకులు



రొళ్ల, మేజర్ న్యూస్ : సీఎం జగన్మోహన్ రెడ్డి రాప్తాడులో ఆదివారం చేపట్టిన సిద్ధం సభకు నియోజకవర్గములోని రొళ్ల మండలం నుండి భారీగా తరలి వెళ్లారు. ముఖ్యంగా మాజీ మంత్రి నరసయ్య గౌడ్, మాజీ కన్వీనర్ శివప్రసాద్, రొళ్ళ జడ్పీటీసీ అనంతరాజు, కన్వీనర్ నరసింహరెడ్డి, జెసీఎస్ కన్వీనర్ నాగేంద్ర,సర్పంచ్ చిన రంగప్ప తదితరులు వేర్వేరుగా మండలాల్లో పర్యటించి సభకు జన సమీకరణ చేసుకుని కార్యక్రమం కు తీసుకెళ్లారు.ఆగలి, రొళ్ళ గుడిబండ, అమలాపురం, మడకశిర మండలాల నుండి భారీగా జన సమీకరణ చేసి దాదాపు 100 బస్సుల్లో సిద్ధం సభకు తరలి వెళ్లారు. అదేవిధంగా ఎమ్మెల్యే తిప్పేస్వామి ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేయించి కార్యకర్తలను తరలించడానికి కృషి చేశారు.

# పచ్చి అబద్ధాలకే పరిమితమైన సీఎం జగన్ సిద్ధం సభ

**జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జి టి సి వరుణ్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సీఎం జగన్ మోహన్ రెడ్డికి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఫోబియా పట్టుకుందని.. జనసేన టిడిపి పొత్తుతో వైసీపీలో వణుకు మొదలైందని రాప్తాడు వేదికగా సిద్ధం సభలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు స్పష్టం చేశాయని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం నియోజకవర్గ ఇన్చార్జి టిసి వరుణ్ అన్నారు. సిద్ధం సభ వేదికగా పవన్ కళ్యాణ్ పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. టీ గ్లాసు ఎక్కడ ఉండాలో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసు అని, తుప్పు పట్టిన ఫ్యాన్ ను ఎక్కడ ఉంచాలో ఇంకా బాగా తెలుసు అన్న విషయం జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనాతెలుసుకోవాలన్నారు. నీతి నిజాయితీ నిబద్ధత చిత్తశుద్ధి కలిగిన పవన్ కళ్యాణ్ పట్ల ప్రజలు ఆకర్షితులు అవుతుండడంతో జగన్మోహన్ రెడ్డికి జ్వరం వస్తోందన్నారు. జనసేన టిడిపి కలిసికట్టుగా ముందుకు వెళ్తే తన ఉనికే ప్రశ్నార్థకమవుతుందన్న భయంతో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మద్యపాన నిషేధం హామీ ఏమైంది.. వారంలో సిపిఎస్ రద్దు హామీ ఏమైంది.. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఏమైంది.. పరిశ్రమల స్థాపన ఏమైంది.. పోలవరం నిర్మాణం ఏమైంది.. ఈ విధంగా 99 శాతం హామీలను తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి సభ వేదికగా రాష్ట్ర ప్రజల చెవిలో క్యాలీఫ్లవర్ లు పెట్టేందుకు 99 హామీలను మీ బిడ్డ పూర్తి చేసాడని చెబుతుండడం సిగ్గుచేటు అన్నారు. నా ఎస్సీ నా ఎస్టి నా బీసీ నా మైనార్టీ అని గుండెలు బాదుకుంటున్న ముఖ్యమంత్రి 27 ఎస్సీ సంక్షేమ పథకాలను రద్దు చేసింది వాస్తవం కాదా.. మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించింది నిజం కాదా.. బీసీల పై వివక్ష చూపుతున్నది ప్రజలకు తెలియదా.. వీటన్నిటిని ఎలుగెత్తి చాటుతున్న పవన్ కళ్యాణ్ ను రాజకీయంగా ఎదుర్కోలేక ముఖ్యమంత్రి వ్యక్తిగత విమర్శలకు పరిమితమయ్యారన్నారు. జగన్ ఎన్ని కుయుక్తులు పన్నిన వైసిపి ఓటమి.. జనసేన - టిడిపి ప్రజా ప్రభుత్వ స్థాపన తధ్యం అని టిసి వరుణ్ ఉద్ఘాటించారు.

## సిద్ధం సభకు తరలిన వైసీపీ నాయకులు

విడపనకల్లు, మేజర్ న్యూస్ : స్థానిక మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ నుండి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్సుల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఇందులో భాగంగానే ఎంపీపీ కరణం పుష్పావతి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలనను ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారని ప్రజలు జగన్ ను తమ గుండెల్లో పెట్టుకున్నారని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 175 /175 స్థానాలను వైసీపీ గెలుస్తుందని విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వైసీపీ జెండా ఎగరవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘరానా మోసం

మొదటి పేజీ తరువాయి

డబ్బులు వేసిన రెండవ రోజు నుంచే వారి ఖాతాలోకి డబ్బులు జమ అవుతూ వస్తాయి. ఉదాహరణకు పెద్ద మొత్తంలో డబ్బులు జమ చేయమని తొలుత విషయాన్ని చెబుతారు. దీంతో ఆశపడిన బాధితులు తొలి మొత్తంగా రూ.9వేలే జమ చేస్తారు. జమ చేసిన రెండవ రోజు నుంచే 257 రూపాయలు వారి ప్రత్యేక ఖాతాకు జమ అవుతూ వస్తాయి. కొద్ది రోజులు గడిచిన తర్వాత ఆ వ్యవస్థ పై పూర్తి నమ్మకం కలిగిన తర్వాత మరికొంత మొత్తాన్ని జమ చేయమని సూచిస్తారు. డబ్బులకు ఆశపడి రూ.66000 జమ చేసిన తర్వాత మొత్తం 75000 అవుతుంది. దీంతో వారి ఖాతాకు ప్రతిరోజు రూ.2000 జమ అవుతూ వస్తాయి. దీనిపై కూడా నమ్మకం కుదిరిన తరువాత మరి పెద్ద మొత్తంలో నగదును జమ చేయమని సూచిస్తారు. ఇక్కడే అసలు తిరకాసు దాగి ఉంది. దీంతో ఒక్కసారిగా రూ.50వే నుంచి రూ.60వేలు జమా చేసిన వెంటనే మీరు నిర్వహించే ఖాతాను పూర్తిగా ఫ్రీజ్ చేసేస్తారు. దీని తర్వాత కొద్ది మొత్తాన్ని డ్రా చేసుకోమని సూచిస్తారు. రూ.పదివేల వరకు డ్రా చేసిన వెంటనే బాధితులకు సంబంధించిన అకౌంట్ పూర్తిగా ఫ్రీజ్ అవుతుంది. దీంతో లబ్ధిదారుడు కట్టిన మొత్తం కనుమరుగైపోతుంది. ఇదే ఘరానా మోసంగా గత కొద్ది నెలల నుంచి ఉమ్మడి రాయలసీమ జిల్లాలలో ఓ పెద్ద లూటీ వ్యవహారంగా కొనసాగుతోంది. కోట్ల రూపాయలలో వేల సంఖ్యలో బాధితులతో డబ్బులు సంస్థ ఆగడాలు ప్రస్తుతం వెలుగు చూశాయి. ఏ లబ్ధిదారుని పలకరించినా లక్షల రూపాయలను జమ చేసినట్లు చెప్పుకుంటున్న వారి సంఖ్య వేల సంఖ్యలో ఉంది. దీనికి సంబంధించి నలుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేశారు. డబ్బులు చెల్లించిన 400 పైబడి లబ్ధిదారులను అందులో సభ్యులుగా చేర్చారు. ఈ మొత్తం వ్యవహారాన్ని వారికి కనుసన్నలలోనే కొనసాగిస్తున్నారు. ఒక్కో డబ్బు చెల్లించే విధానాన్ని బట్టి దానిని ప్రాజెక్టుగా రూపొందించి ప్రాజెక్టు పేరుతో డబ్బులను వసూలు చేశారు. ఏర్పాటుచేసిన గ్రూపుకు అడ్మిన్‌గా జెనీ ం447541220449, రెండవ అడ్మిన్‌గా జెనీ ం447308628971, మూడవ అడ్మిన్ గా రెడ్ రాక్ పవర్ ం44719887643, నాల్గవ అడ్మిన్‌గా ం447443877936 నంబర్లను ఉంచి ఈ మొత్తం వ్యవహారాన్ని కొనసాగించారు.




15వ వార్షికోత్సవం సందర్భంగా విడుదల చేసిన బ్రోచర్

### పోలీసులు అధికారులూ బాధితులే!!

అపరిచితుల వ్యక్తులు సైబర్ నేరాలకు అప్రమత్తంగా ఉండండి అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న అధికారులు, పోలీసులు ఈ వ్యవహారంలో వారే అధిక సంఖ్యలో ఉన్నారని సమాచారం. ఈ వ్యవహారాన్ని కదిరి ప్రాంతానికి చెందిన ఓ మెడికల్ షాప్ నిర్వాహకుడు కడప రాయచోటి జిల్లాల నుంచి ఇక్కడికి అంటించారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోజువారీగా సంపాదన వస్తుందని వారికి ఆశ చూపి ఈ మొత్తం వ్యవహారాన్ని నడిపారని తెలుస్తోంది. ఇప్పటికే వందల సంఖ్యలో బాధితులు సూర్య దినపత్రిక ను సంప్రదించారు.

### 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కొత్త స్కీం

జనవరిలో రెడ్ రాక్ పవర్ లిమిటెడ్ అనే సంస్థ కొత్త స్కీంను తీసుకొచ్చింది ఇందులో భాగంగా 1120 రూపాయలు చెల్లిస్తే రోజుకు 883 రూపాయల ప్రకారం ఆరు రోజులకు కలిపి 5298 రూపాయలను చెల్లిస్తామని నమ్మబలికింది. ఇలా రూ.2,250 చెల్లిస్తే రూ. 11736, రూ.5500 చెల్లిస్తే రూ.30900, రూ.10500 చెల్లిస్తే రూ.58,890, రూ.16,500 చెల్లిస్తే రూ.95,742, రూ.24500 చెల్లిస్తే రూ.1,58,172 చెల్లిస్తామని వారు తెలియజేశారు. దీంతో అధిక డబ్బులకు ఆశపడిన లబ్ధిదారులు వందల సంఖ్యలో డబ్బులను ఆన్లైన్ ద్వారా చెల్లించారు. వీటికి సంబంధించి 991 రూపాయల రీఛార్జ్ చేసుకుని మీ ఖాతాను కన్ఫామ్ చేసుకోవాలని సూచించారు. వీటిని కూడా ఆర్ఎఫ్ ఎలక్ట్రిక్ అండ్ రిఫ్రిజిరేట్ హెూల్సేలర్ పేరుతో రీఛార్జ్ చేయించారు. ఆ డబ్బులను చెల్లించడమే కాకుండా వాటికి తోడుగా ఈ రీఛార్జ్ డబ్బులను కూడా చెల్లించారు.




క్రియేట్ చేసిన గ్రూప్ వివరాలు



రాయచోటిలో ఏర్పాటుచేసిన కార్యాలయం




### 991 రూపాయలతో రీఛార్జ్

ఈ వ్యవహారం అంతా సవ్యంగా సాగిపోవడానికి వారం రోజుల క్రితం ఓ కొత్త నాటకానికి తెర లేపారు. ఈ ఆన్లైన్ వ్యవహారానికి సంబంధించి డబ్బులు ఫ్రీజ్ అవుతున్నాయని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతున్న నేపథ్యంలో సంబంధిత వ్యక్తుల నుంచి ప్రత్యేక సందేశాన్ని లింకు ద్వారా పంపి కొందరు ఆకతాయిలు ఈ అకౌంట్ ఫ్రీజ్ అవుతుందని నమ్మబలికి మీ డబ్బులు మీకు తిరిగి రావాలంటే 991 రూపాయల రీఛార్జ్ చేసుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని సూచించారు. దీంతో వారికి పూర్తి నమ్మకం కలిగి వేల సంఖ్యలో లబ్ధిదారులుగా ఉన్నవారు వారు చెప్పిన విధంగానే 991 రూపాయలతో రీఛార్జ్ చేసి పూర్తిగా చేతులు దులుపుకునే పరిస్థితి వచ్చేసింది. చేసుకున్న రెండవ రోజే వారి అకౌంట్లు పూర్తిగా ఫ్రీజ్ అయిపోయాయి. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం అంటూ ప్రతి ఒక్కరూ నీతులు చెబుతున్నారే తప్ప వారి బాధ వర్ణనాతీతంగా మారింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇటీవల కాలంలో ఇలాంటి కొత్త కొత్త సంస్థలు పుట్టుకొచ్చి బాధితులను దోచుకుంటున్నాయి.

### నిండా ముంచేశారు..
#### ఓ బాధితుడి ఆవేదన

నాదిగాండ్లపెంట మండలంలోని మలమీద పల్లి గ్రామం నా పేరు మహబూబ్ ఖాన్ గత నెల 9వ తేదీన రూ.9000 జమ చేసి ప్రతిరోజు రూ.257 రూపాయలు సంపాదించాను. దీంతో డబ్బులు జమ అవుతున్నాయని అదే నెల 25వ తేదీన మరో రూ.66000 జమ చేసి మొత్తం రూ.75000 జమ చేశాను. దీంతో ప్రతిరోజు 2000 రూపాయలు జమ అయ్యాయి. మరి మూడుసార్లు డబ్బులు జమ చేసి మొత్తంగా 1,13,550 జమా చేశాను. ఈనెల 8వ తేదీన రూ.6,500 9వ తేదీన రూ.5200 తీసుకున్నాను. ఈనెల 11వ తేదీన కంపెనీ వారి సూచన మేరకు 991 రూపాయల రీఛార్జ్ కూడా చేయించాను. తీరా 13వ తేదీ నుంచి కనీసం తన ఖాతాకు సంబంధించిన లావాదేవీలు ఏమీ చూపడం లేదు. తన డబ్బులు ఏమయ్యాయో అర్థం కాని పరిస్థితి నెలకొందని వాపోయాడు.





## విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

పుట్టపర్తి. మేజర్ న్యూస్:

సిద్ధం పర్యటనకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సత్య సాయి విమానాశ్రయానికి విచ్చేయగా ఆయనకు అధికారులు ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటనలో భాగంగా ఆదివారం గన్నవరం నుంచి ప్రత్యేక విమానం ద్వారా ముఖ్యమంత్రి మధ్యాహ్నం 3:10 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకున్నారు. విమానాశ్రయంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆర్గనైజింగ్ ట్రస్టీ రత్నాకర్, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, ఆర్డీవో భాగ్యరేఖ, పుట్టపర్తి ఎమ్మార్వో వేణుగోపాల్, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా అనంతపురం జిల్లా రాప్తాడు కు బయలుదేరి వెళ్లారు. తిరిగి సాయంత్రం 6 గంటలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సత్యసాయి విమానాశ్రయానికి చేరుకొని ఇక్కడి నుంచి విమానం లో గన్నవరం బయలుదేరి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ముఖ్యమంత్రి కి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో పాటు పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి వీడ్కోలు పలికారు.

## గురువులు, విద్యార్థుల అనుబంధం వెలకట్టలేనిది

- పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక
- గురువులను ఘనంగా సత్కరించిన పూర్వ విద్యార్థులు
- నాడు విద్యార్థులే నేడు ఉన్నత హెూదాల్లో
- విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడం గురువులకు గర్వించదగ్గ విషయం
- తండ్రి తర్వాత తండ్రి లాంటి వాడు గురువు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** గురువులు విద్యార్థులకు చేరవేసిన సేవలు వెలకట్టలేని వని నేడు ఉన్నత స్థాయికి ఎదిగిన విద్యార్థిని, విద్యార్థులు ప్రశంసించారు. ఆదివారం సెట్టూరు మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థిని, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కలయిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనాటి 2000-2001 గ్రూప్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ గురువులైన బి వెంకటేషులు, ఆదినారాయణ, చంద్రమౌళి, షడాక్షర బొమ్మయ్య, హనుమన్న, మల్లారెడ్డి, సూర్య ప్రకాష్, గంగాధర, చంద్రాయుడు అయినా ఉపాధ్యాయ గురువులకు ఘన సన్మాన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. వారికి విద్యార్థిని విద్యార్థులు దుశ్శాలువ కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ గురువులు మాట్లాడుతూ ఆనాటి విద్యార్థిని విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో చేరుకోవడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. తమ విద్యార్థులైన శిష్యులు ఉన్నత స్థానాల్లో చేరుకోవడం పట్ల తొలు త సంతోషించే ఏకైక వ్యక్తి గురువు అన్నారు. గురువు అనేవారు ఒక శక్తి లాంటివాడు, గురువు అనేవారు ఓక సంఘటన, విద్యార్థులకు అనునిత్యం ఒక పాఠంను బోధించేవాడు ఉపాధ్యాయుడు. విద్యార్థులకు జీవితమంటే ఏమిటి అని వివరించి, విజ్ఞానం అంటే ఏమిటి అనేవి నూరి పోసేవాడే గురువు అన్నారు, వీరిని ఉన్నత మైన స్థానాలకు ఇంజనీరులు, డాక్టర్లు ,ఉపాధ్యాయులు తదితర వివిధ రంగాలలో ఉన్నత మైన శిఖరాలకు తీసుకు వెళ్లి సరైన పద్ధతిలో తీర్చిదిద్దేవాడే ఉపాధ్యాయుడు. గురువు గారు ఏ ఉపాధ్యాయుడైన విద్యార్థుల పట్ల విది నిర్వహణలో అంకిత భావం తో పని చేసినప్పుడే విద్యార్థుల మన్నలు పొందడం సాధ్యమవుతుందని వివరించారు. శిష్యుడు ఎంత ఉన్నత శిఖరానికి ఎదిగిన గురువుకి పుతృనితో సమానమన్నారు. విద్యార్థిని విద్యార్థులకు చదువు చెప్పిన గురువులను తల్లిదండ్రులను జీవితంలో ఎన్నటికీ మర్చిపోరాదన్నారు. తండ్రి తర్వాత తండ్రి లాంటివాడు గురువు అన్నారు. నేటి సమాజానికి ఉపాధ్యాయులను ఆదర్శప్రాయాలుగా స్ఫూర్తిగా తీసుకోవాలని వారి అడుగుజాడల్లో నడవాలని, వీరికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. నాడు విద్యార్తులు గురువులకు మధ్య నెలకొన్న సత్సబంధాలను స్మరించుకొని చాలా ఆనందం వ్యక్తం చేశారు. నాటి విద్యార్థిని విద్యార్థులు వివిధ రంగాలలో రాణిస్తున్నారు. ఈ సందర్భంగా కె, హర్ష మాట్లాడుతూ తమకు గురువులు ఎన్నో విద్యా బుద్దులు నేర్పి తమ విద్యాభివృద్ధికి కృషి చేసిన గురువుల రుణం ఎన్నటికీ తీర్చుకోలేని దని అన్నారు. తమపై చూపుతున్న ఆదరణ, ప్రేమాభిమానాలు గుర్తు చేశారు. గురువుల ప్రేమ ఆదరణలు ముందు ఏది వెలకట్టలేనిదని వివరించారు. విద్యార్థులందరూ ఉన్నత స్థాయిలో ఉన్నారంటే దానికి కారణం విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులే కీలకమన్నారు. పూర్వ విద్యార్థులు మరెన్నో రంగాలలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు హరీష్, వరలక్ష్మి, శేఖర్, రమేష్, సతీష్, త్రివేణి, సోమనాథ్, శంకర్, రోజావలి, శ్యామలమ్మ, మల్లారెడ్డి, రూపవతి, శివప్రసాద్, వాణి, బ్రహ్మయ్య, నాగేంద్ర, వన్నప్ప, 2000-2001 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ ఆర్ చెన్నారెడ్డి, గ్రామ పెద్దలు కే రుద్రముని, పూజారి ప్రభాకర్, కె చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధం సభలో అన్నీ అబద్ధాలే..

**- రైతాంగాన్ని ఆదుకొన్న ఘనత చంద్రబాబుదే..**
**- జగన్‌ను పంపడానికి ప్రజలు సిద్ధం..**
**- టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్**



కదిరి, మేజర్‌న్యూస్ : రాప్తాడు సిద్ధం సభలో జగన్ చెప్పిన మాటలన్నీ అబద్ధాలే అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ విమర్శించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పదే పదే జగన్ చంద్రబాబునుద్దేశించి 14ఏళ్ల ముఖ్యమంత్రిగాఉన్న సమయంలో ఒక్క మంచి పని అయినా చేశావా? అని మాట్లాడడం ఎంత వరకు సమంజసమన్నారు. ముందు చూపుతో రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని డ్రిప్, స్ప్రింకర్లు చంద్రబాబు అందజేశారని, రైతాంగాన్ని అన్ని రకాలుగా ఆదుకొన్న ఘనత బాబుకే దక్కుతుందన్నారు. అలాంటి నాయకుడిపై ఇష్టానుసారంగా విమర్శలు గుప్పించడం సబబు కాదన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా చంద్రబాబు చేసిన అభివృద్దే కనిపిస్తుందని, ఈ ఐదేళ్లలో ఒక్క అభివృద్ధే పని అయినా చేపట్టావా? అని ప్రశ్నించారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేయడంతో పాటు మహిళలు ఆర్థికంగా ఎదగడానికి తోడ్పాటు అందించిన నాయకుడు చంద్రబాబు అన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై దాడులు మితిమీరిపోయాయని, దశలేని దిశా చట్టాన్ని తీసుకొచ్చి, సిద్ధం సభలో ప్రగల్భాలు పలకడం దౌర్భాగ్యమన్నారు. వచ్చే ఎన్నికలలో యువత,ఉద్యోగులు, రైతులు, మహిళలు జగన్మోహన్‌రెడ్డిని సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# జూపూడి వ్యాఖ్యలు సిగ్గుచేటు..



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మా త డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ పై ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారుడు జూపూడి ప్రభా కర్ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని టిడిపి ఎస్సీ నాయకులు పేర్కొ న్నారు. ఆదివారం పట్టణంలోని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట నివాసం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ విదేశీ విద్య పథకం పేరు మార్పుపై జూపూడి చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసినంత మాత్రాన ఆయన స్ఫూర్తి వైసిపి నేతలకు అబ్బుతుందా అంటూ విమర్శలు గుప్పిం చారు. ప్రభుత్వం వచ్చాక ఎస్సీ లపై దాడులు ఎక్కువయ్యా యని పేర్కొన్నారు. వెంటనే ఆయన తో పాటు ఎస్సీ చైర్మన్ నాగార్జునలు పదవులు రాజీనా మా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశం లో విశ్వనాథ్, రామాంజి, చిన్నప్ప, గంగాధర్, నరసింహ, కిష్టప్ప, హరి పాల్గొన్నారు.

# సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

**- ‘సిద్ధం’ సభకు వాటర్, అన్నం ప్యాకెట్లు పంపిణీ చేసిన బీసీ రమేశ్ గౌడ్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సంక్షేమ ప్రదాత, రాయలసీమ ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా రాష్ట్ర ప్రజలందరూ ఆశీర్వదించాలని వైసీపీ బీసీ సెల్ జోనల్ ఇన్‌ఛార్జ్ బీసీ రమేశ్ గౌడ్ కోరారు. రాప్తాడు వద్ద ఆదివారం నిర్వహించిన ‘సిద్ధం’ కార్యక్రమానికి హాజరైన అశేష జనవాహినికి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధుల సూచనల మేరకు.. బీసీ రమేశ్ గౌడ్ అన్నం ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ రమేశ్ గౌడ్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రతి పేదవాడి సంక్షేమం, అభివృద్ధి కోరిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అలాంటి ముఖ్యమంత్రిని మళ్లీ ఆశీర్వదించి సీఎం చేసుకుందామని తెలిపారు. రాయలసీమలో నిర్వహించిన ‘సిద్ధం’ కార్యక్రమం నుంచి ఎన్నికల శంఖారావం పలకడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో చింతా సోమశేఖరరెడ్డి, అమరనాథ్‌రెడ్డి, రమణారెడ్డి, హేమకిరణ్, హిదయతుల్లా, ఇర్షాద్, వెంకటేశ్, బెస్త వెంకటేశ్, ఆసిఫ్, దాదు, భాస్కర్, చంద్రాయుడు, మణికంఠ పెద్ద ఎత్తున నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రజలే బలం..మళ్లీ వైసీపీదే అధికారం

**- సిద్ధం సభకు తరలిన వైసీపీ శ్రేణులు - జెండా ఊపి బస్సులను సమన్వయకర్త బి.ఎస్. మక్బూల్ అహ్మద్**

**కదిరిటౌన్, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాప్తాడు నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన సిద్ధం బహిరంగ సభకు కదిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త బి.ఎస్. మక్బూల్‌అహ్మద్ ఆధ్వర్యంలో 230 బస్సులలో తరలివెళ్లారు. కదిరి రూరల్ మండలంలోని అనంతపురం జాతీయ రహదారిపై నున్న టోల్ గేట్ వద్ద బస్సులను మక్బూల్ అహ్మద్ జెండాను ఊపి బస్సులను ప్రారంభించారు. కదిరి నియోజకవర్గంలో వైసీపీ నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు తరలివచ్చారు. తరలివెళ్తున్న కార్యకర్తలు, నాయకులకు మక్బూల్ అహ్మద్ భోజన వసతిని ఏర్పాటు చేశారు. అనంతరం బీఎస్ మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ మళ్లీ రాష్ట్రంలో జగనన్న పాలన వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిద్ధం సభకు రాయలసీమలోని అన్ని నియోజకవర్గాల నుంచి లక్షలాది మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రతి సంక్షేమం పథకం, ప్రతి గుమ్మానికి చేరాయని, ప్రతి కుటుంబం పథకాలతో లబ్ది పొందారన్నారు. వచ్చే ఎన్నికలలో ఎంత



మంది పొత్తుల పేరుతో ఒక్కటైనా జగన్మోహన్‌రెడ్డిని ప్రభంజనం ముందు కొట్టుకు పోతారన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు డాక్టం బత్తల హరిప్రసాద్, డాక్టర్ బత్తల వెంకటరమణ, వజ్రభాస్కర్‌రెడ్డి, పరికి సాధిక్, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పవన్, చంద్రబాబును విమర్శించేందుకే సీఎం సిద్ధం సభ

**- జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గాజు గ్లాస్ ను ఎక్కడ పెట్టా లో.. తుప్పు పట్టిన ఫ్యాన్ ను ఎక్కడ ఉంచాలో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. రాప్తాడు సిద్ధం సభ వేదికగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు పత్తి చంద్రశేఖర్ కౌంటర్ ఇచ్చారు. కేవలం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలుగుదేశం అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పై విమర్శ లు చేసేందుకే సిద్ధం సభ నిర్వహించినట్టు ఉందన్నారు. 99 శాతం హామీలు అమలు చేశానని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి గుండెల మీద చెయ్యి వేసుకుని మద్యపానం నిషేధం చేసిన తర్వాతే ఓటు అడుగుతానని చెప్పిన విషయాన్ని ఎందుకు ఈ సభలో ప్రస్తావించ



లేదన్నారు. సిపిఎస్ రద్దు పై ఉద్యోగ ఉపాధ్యాయులకు సమాధానం ఎందుకు చెప్పలేదన్నారు. కేవలం తప్పుడు వ్యాఖ్యలు, అబద్ధపు మాటలకే సిద్ధం సభ పరిమితమైందని పత్తి చంద్ర శేఖర్ అన్నారు. పవన్ కళ్యాణ్ పై మరోసారి వ్యక్తిగత విమర్శలు చేస్తే జగన్మోహన్ రెడ్డి మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై సిద్ధం సభలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# జిల్లా కాపు సంక్షేమసేన ఆధ్వర్యంలో దళితుల ఆత్మీయ కలయిక



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు సంజీవ రాయుడు ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో దళితుల ఆత్మీయ కలయిక నిర్వహించారు. ముఖ్య అతిధి గా పాల్గొన్న ముక్కోటి అంబిక సేవా చారిటబుల్ ట్రస్ట్ అధినేత , జనసేన సీనియర్ నాయకులు దంపెట్ల శివ పాల్గొని ప్రసంగిస్తూ పార్టీ స్థాపించినప్పటి నుంచి పని చేస్తున్న ప్పటికీ గ్రామాల్లో సరైన నాయకత్వం నాయకత్వాలు లేకపోవడం వలన పార్టీ బలోపేతం చేయలేకపోతున్నామనీ తెలిపారు. ముఖ్యంగా దళిత సోదరులు అయితే మరీ వెనుకబడి పోతున్నామని, పార్టీలో ఖచ్చితమైన దిశా నిర్దేశం చేసే నాయకులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపుసంక్షేమ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి తోట ప్రకాశ్, ఎస్టి ప్రజాసామాఖ్య వ్యవస్థాపకులు మల్లికార్జున , మహ జనసేన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సిద్ధార్థ బాబు, ఇతర దళిత నాయకులు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫోటో జర్నలిస్ట్‌పై దాడి హేయం

**- జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టీసి వరుణ్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాప్తాడు వేదికగా నిర్వహించిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ కృష్ణ పై దాడి హేయమైన చర్య అని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జ్ టిసి వరుణ్ అన్నారు. ఓటమి భయం అభద్రత భావంతోనే వైసిపి నాయకులు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో పాత్రికేయుల పాత్ర గణనీయమైందని, అలాంటి పాత్రికేయులపై దారి జరగడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. జనసేన పార్టీ తరపున ఫోటో జర్నలిస్ట్ కృష్ణకు సంఘీభావం తెలిపారు.

# వైయస్సార్ కాలనీ, మరువకొమ్మ కాలనీలో జనసేన రక్షిత మంచినీరు సరఫరా



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంత నగర ప్రజల దాహార్తి తీర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి సి ఆధ్వర్యంలో ఆదివారం వైయస్సార్ కాలనీ, మరువకొమ్మ కాలనీలో రక్షిత మంచినీటిని సరఫరా చేశారు. నగరంలో తాగునీటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో పలు కాలనీల ప్రజలు జనసేన పార్టీ సంప్రదిస్తున్న విషయం విధితమే. ఫోన్ కాల్ ద్వారా స్పందిస్తు, ప్రజల దాహార్తి తీరుస్తున్న జనసేన అర్బన్ ఇన్చార్జ్ వరుణ్ కు ఆయా కాలనీల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శిలు ఆవుకు విజయకుమార్, నగర ప్రధాన కార్యదర్శిలు హుస్సేన్, నగర కార్యదర్శిలు అంజి, ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యులు కలిమిశెట్టి వెంకటేష్ మరియు నాయకులు ఉదయ్, పునీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి అమానుషం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ పై వైసీపీ కార్యకర్తలు దాడి చేయడం దుర్మార్గమని ఆత్మకూరు మండలం కన్వీనర్ బోయ శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. ఆయన మాట్లాడుతూ రాప్తాడు లో జరిగిన సిద్ధం బహిరంగ సభ న్యూస్ కవర్ చేస్తున్న కృష్ణ పై వైసిపి నాయకులు వైసిపి గూండాలు విచక్షణారహితంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన వైసీపీ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# హామీలు ఇచ్చి మోసం చేసిన జగన్ రెడ్డి

**-రాయలసీమ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి**
**-రాయలసీమ నమ్మక ద్రోహి జగన్ రెడ్డి**
**-తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ పట్ట ణంలో కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ మాట్లాడుతూ సిద్ధం పేరుతో రాప్తాడుకు ఎందుకు వస్తున్నాడో అంతుచిక్కని విషయం అని, దేనికి సిద్ధమో రాయలసీమ ప్రజలకు సమాధానం చెప్పాలని సవితమ్మ డిమాండ్ చేశారు. రాయలసీమ యువత కోసం పరిశ్రమల స్థాపన జరిగిందా, రాయలసీమ రైతుల కోసం తాగు, సాగు నీటి ప్రాజెక్ట్ ల నిర్మాణం జరిగిందా అని ప్రశ్నించారు. మూడు రాజధానుల్లో రాయలసీమ కు న్యాయ రాజధాని అన్నావ్ కదా, మరి న్యాయ రాజధాని ఎక్కడ జగన్, అంగన్వాడీ ఉద్యోగులకు హామీ ఇచ్చిన విధంగా జీతాలు పెంచారా, ప్రభుత్వ ఉద్యోగులకు హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్‌ను రద్దు చేశారా అన్నారు. నిరుద్యోగ యువత కోసం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్సీ అన్నారు, మరి ఎక్కడ జగన్ రాయలసీమను ఇండస్ట్రియల్ హబ్ మారుస్తాను, కడప లో స్టీల్ ప్లాంట్ పూర్తి చేసి రాయలసీమ ప్రజలకు అంకితం చేస్తానని ప్రగల్బాలు పలికి రాయలసీమ ప్రజలతో ఓట్లు వేయించుకొని 49సీట్లు గెలిచి రాయలసీమకు చేసింది జీరో. రాయలసీమలో కియా, టిసిఎల్, హీరో మోటార్స్, ఇసుజ లాంటి ఎన్నో కంపెనీ లు, సెంట్రల్ యూనివర్సిటీలు, సాగు, తాగు నీటి ప్రాజెక్ట్ లు, అనేక మౌలిక సదుపాయాలు గత తెలుగుదేశం ప్రభుత్వం లోనే చంద్రబాబు నాయుడు మాత్రమే చేశారని చెప్పారు. జగన్‌కు దేవుడు ఓటమిని రాసిపెట్టాడని వైసిపి నుండి పోటీ చేసేందుకు అభ్యర్థులు లేక పక్క జిల్లాల నుండి తీసుకొస్తున్నారని రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి కి రాయలసీమ ప్రజలంతా ఓటు తో బుద్ధి చెప్పాలని, జగన్ రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో కూడా చిత్తు చిత్తుగా ఓడించి రాయలసీమ భవిష్యత్తు ను కాపాడుకొందామని సవితమ్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు డివి ఆంజనేయులు, గుట్టురు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, త్రివేంద్ర నాయుడు, చిన్నపోతన్న, అంజినప్ప, వీరచిన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

# 50 కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరిక

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోట్లురూ గ్రామంలో గొట్లూరు పవన్, వారి మిట్టబిందం, బంధువులు మొత్తం 50 కుటుంబాలు వైయస్సార్సీపి పార్టీలోకి చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పార్టీ కండువా గప్పి ఘనంగా స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారికి, రాజకీయాలకి అతీతంగా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి అభివృద్ధి బాటలో ముందుకు వెళుతున్నాడని తెలిపారు. నాడు పార్టీలో చేరిన వారు వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని, సైనికుల్లా పనిచేసే మరోసారి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నవరత్నాలు అనే పథకం మాకు ఎంతో నచ్చిందని, రాజకీయాలకు అతీతంగా ఇటువంటి పథకాలు మా గ్రామంలో అందరినీ ఆకట్టుకున్నాయని, నిరంతరం పార్టీ అభివృద్ధికి పని చేస్తామని తెలిపారు.

# అభివృద్ధిని కాంక్షించే చంద్రబాబును ఆదరిద్దాం



**ధర్మవరం మేజర్ న్యూస్.** రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే చంద్ర బాబు నాయుడు ను మరోసారి గెలిపించి ముఖ్యమంత్రిగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండ లంలోని పోతుకుంట పంచాయతీలో బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి మాజీ కన్వీనర్ గొట్లూరు శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శి విజయసారథి చౌదరి, ఉపాధ్యక్షులు చిగిచెర్ల రాఘవరెడ్డి, రేగాటిపల్లి వరదరాజులు, ధర్మపురి శ్రీనివాసరాజు, పోతుకుంట రమేష్ జంగం నరసింహులు అమర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబు శృతి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ద్వారా సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికీ వివరిస్తూ వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం జరుగు తోందన్నారు. తమ పిల్లల భవిష్యత్తు కావాలంటే మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని వారు పేర్కొన్నారు. సైకో జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు వల్ల రాష్ట్రం 20 ఏళ్లు అభివృద్ధిలో వెనక్కి వెళ్లిందని వారు పేర్కొన్నారు.

# రాయలసీమ ప్రజలే ప్రభుత్వాన్ని గద్దె దించుతారు

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాయలసీమ కరువు పేరు చెప్పి రాయలసీమ ప్రజలను ఎన్నిసార్లు మోసం చేస్తారని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పై జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా రాయలసీమ ప్రజలకు మోసపు ప్రకటనలతో చేసింది చాలు అని, ఇక నిన్ను నమ్మేవారు ఎవరూ లేరని తెలిపారు. రాయలసీమ యువత కోసం ఏం చేశావని, బహిరంగ సభ నిర్మించాలని ప్రశ్నించారు. యువత కోసం ఎన్ని ఫ్యాక్టరీలు తీసుకొచ్చి, ఎంతమందికి ఉద్యోగాలు కల్పించావో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 57 నెలల్లో వైఎస్ఆర్సిపి సాధించిన అభివృద్ధి భూ కబ్జాలు, రౌడీయిజం, గుండాయిజం, ఇసుక దందాలు మాత్రమేనని దుయ్యబట్టారు. ఇక రాయలసీమ ప్రజలే మీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి సిద్ధం గా ఉన్నారని తెలిపారు. పేరుకు మాత్రం కులానికి ఓ కార్పొరేషన్లు పెట్టావని, ఆ కార్పోరేషన్ ద్వారా ప్రజలకు చేసింది శూన్యమైన అని దుయ్యబట్టారు. వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు మాత్రం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రోటోకాల్ కల్పించావ ని ఎద్దేవా చేశారు. ఇక కొన్ని నెలలు మాత్రమే రాష్ట్ర ప్రజలు నీ ప్రభుత్వం పై విశ్వాసం ఉంచుతారని, తదుపరి టిడిపి జనసేనతో కూడిన ప్రభుత్వం తప్పక వస్తుందని వారు తెలిపారు.

# సిద్ధం సభకు తరలిన వైసీపీ నాయకులు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుగొండ నియోజకవర్గంలోని రాంపురం పంచాయతీ నుండి పెనుకొండ సమన్వయకర్త మంత్రి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో చనమనేని గోపాల్ రెడ్డి సహకారంతో మూడు బస్సుల్లో ప్రజలు తరలి వెళ్లారు. ఇందులో భాగంగానే గోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలనను ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారని, ప్రజలు జగన్‌ను తమ గుండెల్లో పెట్టుకున్నారని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 175, 175 స్థానాలను వైసీపీ గెలుస్తుందని పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త మంత్రి ఉషశ్రీ చరణ్ భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పెనుకొండ కోటపై వైసీపీ జెండా ఎగరవేస్తామని రాంపురం గోపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, చిన్న అంజి, గోవిందప్ప, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల
# అపూర్వ సమ్మేళనం



**రామగిరి మేజర్ న్యూస్:.** 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భముగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003బి 2004 విద్యా సంవత్సరమునకు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ విద్యా సంవత్సరానికి సంబంధించిన అందరూ ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు వ్యాయామ ఉపా ధ్యాయులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగాకార్యక్రమంలో భాగంగా ఆనాటి విద్యార్థినీ విద్యార్థులు తమ తమ స్మృతులను పంచుకున్నారు. ఆహ్వానితులైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులకు పలు విషయాల పట్ల సూచనలను అందించి సామాజిక బాధ్యతను నిర్వర్తించవలసిందిగా కర్తవ్యోన్ముఖులను చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ గురువులను సముచిత రీతిలో సత్కరించి తమ కృతజ్ఞతలను తెలియజేసుకున్నారు.

# ముగిసిన ప్రాణ ప్రతిష్ట మహోత్సవం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని జోగోని కుంట పార్థసారథి నగర్లో శ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీ పోతులయ్య స్వామి, శిఖర కలశ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా మూడు రోజులు పాటు భక్తాదుల నడుమ నిర్వహించుకున్నారు. చివరి మూడవ రోజు ఆదివారం ప్రాతఃకాల పూజ ప్రతిష్ట హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత శ్రీ ముత్యాలమ్మ తల్లి, పోతులయ్య స్వామి శిఖర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. మధ్యాహ్నం దాదాపు 1000 మంది దాకా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నందమూరి తారకరత్న ప్రథమ వర్ధంతి

**- నివాళులర్పించిన బికె పార్థ కుమారుడు సాయి కళ్యాణ్**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నంద మూరి తారకరత్న ప్రథమ వర్ధంతి సంద ర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బికే పార్థసారధి కుమారుడు సాయి కళ్యాణ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు రవి శంకర్, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చిన్న వెంకటరాముడు, కన్నా స్వామి, పులగుర శ్రీనివాసులు, సాయి ప్రసాద్, పోతిరెడ్డి, బోయ అనిల్ కుమార్, షౌకత్, వాజిద్, గుట్టురు నాగరాజు, నాగప్ప, బాలు నాయక్, నాని, వర ప్రసాద్, సానిపల్లి సూరి, మహమ్మద్, నవీన్ కుమార్, జిరాక్స్ సీనా, షీప్ ఫారం సీనా, సాదిక్, గోనిపేట వెంకటేష్, జిలాన్, సాదిక్, చిన్న రాయల్, తోటగేరి శివ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అబాకస్ పోటీల్లో ధర్మవరం విద్యార్థుల సత్తా



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఎనిమిదవ అంత ర్జాతీయ అబాక పోటీలలో మిరాకిల్ ఎడ్యుకేషన్ సెంటర్ విద్యార్థులు తమ సత్తా చాటారని సంస్థ ప్రాంజెంజ్ చంద్రశేఖర్ డైరెక్టర్ శ్రీవాణి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జనవరి 28న చెన్నైలో అబాకస్ పోటీలు నిర్వహించగా ప్రపంచవ్యాప్తంగా 12 వేలకు పైగా చిన్నారులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఇందులో ధర్మవరం మిరాకిల్ ఎడ్యుకేషన్ సెంటర్ నుండి 22 మంది విద్యార్థులు పాల్గొని, తమ ప్రతిభ కనబరిచి, చక్కటి ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రతిభ ఘనపరిచిన వారిలో నాగ హితశ్రీ, తేజ కృష్ణ ఛాంపియన్షిప్ ను సాధించడం జరిగిందన్నారు. అదేవిధంగా కేదార్నాథ్, సంజయ్, జాన్వి, విఖ్యాత్ భవిన్ సాయిలు అత్యున్నత ప్రతిభ ఘనపరిచి గ్రాడ్యుయేషన్ కి అర్హత సాధించడం జరిగిందన్నారు. తదుపరి హేమస్య, నాగసాయి ఆదర్శ అక్షిత్, జస్వంత్, ఆదిత్య, శ్రీ నిత్య, సాయి వర్షిణి, హిమజ, భాను ప్రకాష్,భవ్య, మోచజ్ఞ, గ్రీష్మ, కావ్య ,విన్నర్ షిప్ సాధించడం జరిగిందని తెలిపారు. తమ చిన్నారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరచడం ఎంతో గర్వంగా ఉందని వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వీరందరినీ ఎన్జీవోములో సన్మాన సభ నిర్వహించి, ప్రముఖ డాక్టర్ శివ నగేష్ గుప్తా, ప్రముఖ లాయర్ కృష్ణమోహన్, చేతులమీదుగా ట్రోపీలు, ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు.

## నేడు టిడిపి నియోజక వర్గ కార్యకర్తల సమావేశం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె అధ్యక్షతన ఉదయం 11 గంటలకు విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు మండల కన్వీనర్ జయచంద్ర తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ కన్వీనర్లు క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు బూత్ కమిటీ కన్వీనర్లు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని ప్రతి ఒక్కరూ హాజరుకా వాలన్నారు.

## సిద్ధం సభకు భారీగా తరలిన నాయకులు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాప్తాడులో తల పెట్టిన సిద్ధం సభకు మండలంలో వైసిపి నాయకులు, కార్య కర్త లు భారీగా బస్సుల్లో తరలి వెళ్లారు. ఉదయమే మండల వ్యాప్తంగా అన్ని గ్రామా ల నుండి అధిక సం ఖ్యలో నూతన ఉత్సాహంతో ముఖ్యమంత్రి పాల్గొనే సభకు తరలివెళ్లారు. కార్యక్ర మంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ రాజు నాయుడు, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ షామీర్ భాష, తోపాటు సర్పంచులు, ఎంపీటీసీలు, వాలం టీర్లు, సచివాలయ కన్వీనర్లు, డీలర్లు పాల్గొన్నారు.

## కందికుంట సమక్షంలో టిడిపిలోకి చేరిక



కదిరి, మేజర్ న్యూస్ :పట్టణంలోని 31 వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ ప్రసాద్, శ్రీరాములు లతో పాటు ఆ వార్డుకు చెందిన పలువు రు యువకులు ఆదివారం కదిరి టిడిపి ఎమ్మెల్యే పార్టీ కంది కుంట వెంకట ప్రసాద్ సమక్షంలో తెలుగు దేశం పార్టీలోకి చేరారు. అలాగే కదిరి రూరల్ మండలంలోని సముద్రం గ్రామం లోని 50 కుటుంబాలు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో పార్టీలోకి చేరారు. అలాగే ఎర్రదొడ్డి పంచాయతీకి చెందిన పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పార్టీని వీడి కందికుంట సమక్షంలో టిడిపిలోకి చేరారు. లోకి చేరిన వారికి కందికుంట వెంకట ప్రసాద్ కండు వాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు. క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్ధం సభకు తరలిన వైయస్సార్సీపీ శ్రేణులు

అమడగూరు, మేజర్ న్యూస్ : నవరత్నాల రూపకర్త, నిరుపేదల ఆశాజ్యోతి, రైతు బాంధవుడు ముఖ్య మంత్రి జగన్మో హన్ రెడ్డి తలపెట్టిన ఎన్నికల శంఖారావం లో భాగంగా ఆదివారం ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు సమీ పంలో నిర్వ హించిన సిద్ధం సభకు నుంచి పుట్టపర్తి శాసనస భ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అమడగూరు మం డలం నుంచి వేలాదిగా వైఎస్ఆర్సిపి శ్రేణులు తరలివెళ్లారు. మండలం నుంచి ఎన్న డూ లేని విధంగా సిద్ధం సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివెళ్లడం విశేషం. మం డలంలోని 10 గ్రామ పంచాయతీ ల నుంచి మహిళలు, రైతులు, నిరుద్యోగు లు సైతం వేలాదిగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు బొమ్మిరెండ్డి సూర్య నారాయణ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు గుమ్మల ధర్మారెడ్డి, మండల డీలర్ల సంగం అధ్యక్షులు కొండారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు మాధవరెడ్డి, ప్రతా పరెడ్డి, రవీందర్ రెడ్డి, రమణారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ప్రభాకర, రఘునాథ్ రెడ్డి, సుబ్బిరెడ్డి, బయారెడ్డి, రమణప్ప, అమర, రవి, పాల్గొన్నారు.




## మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్.. పోస్టర్ ద్వారా యువతకు అవగాహన

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆది వారం మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్ కార్య క్రమం ద్వారా యువ తకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ యువత మీమూల్యమైన మొదటి ఓటును నవ్య ఆంధ్రప్రదేశ్ సృష్టికర్త మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించాలని పిలుపు నిచ్చారు. అనంతరం సీబీఎన్' పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం18 సంవత్స రాలు నిండి ఉన్న యువతి, యువకులు మొదటిసారి ఓటు హక్కును వినియోగిం చుకోనున్న యువతకు ఓటు పట్ల అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం రాబోయే సార్వత్రిక ఎన్నికలు ఏపీ ప్రజలకు మీ మొదటి ఓటు ఎంతో ముఖ్యమైనది విలువై నదని వారు తెలిపారు. రాష్ట్రంలో ఒక సైకోతో పోరాడుతున్నామని, రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరూ బాధ్యతా యుతంగా పోరా డాలని పిలుపునిచ్చారు. మొదటిసారి ఓటు వినియోగిం చుకునే 18 సంవ త్సరాల" యువత" కోసం పుట్టపర్తి కేంద్రం లో టీడీపీ తరపున అవగాహన కార్యక్ర మాలు



చేపడతామని అలాగే ప్రజల ముందుకు వెళ్లి మొదటిసారి ఓటు హక్కు వినియోగిం చుకునే యువత బాధ్యతగా ఆలోచించి ఓటు వినియోగిం చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గన్రెడ్డి, డాక్టర్ బుట్టి నాగభూషణ నాయు డు, తెలుగుదేశం పార్టీ నాయకులు అమ ర్నాథ్ రెడ్డి,మంజునాథ్ రెడ్డి, రవీంద్ర నాయక్, చంద్రశేఖర్ రెడ్డి, యువత నవీన్,మసక వంకపల్లి ఈశ్వర య్య, బీసీ నాయకులు శ్రీనివాసులు, పల్లపు ప్రతాప్, మైనార్టీ నాయకులు ఆటో బాషా, చంద్రమోహన్ రెడ్డి, అగ్గి రాముడు, నరసింహులు ,వాల్మీకి గంగాద్రి, రమణ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫోటో జర్నలిస్టుపై దాడి చేయడం దుర్మార్గం..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడు సిద్ధం సభ కవరేజ్ కోసం వెళ్లిన ఏబీఎన్ జిల్లా ఫోటో జర్నలిస్ట్ కృష్ణ పై వైసిపి కార్యకర్తల దాడి దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. వందల మంది వైసీపీ అల్లరి మూకలు కృష్ణ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచడం చాలా దారుణం అన్నారు. ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్య శంకర్ నాయక్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడులో ఆదివారం నిర్వహించిన 'సిద్ధం' భారీ బహిరంగ సభకు విచ్చేసిన ముఖ్య మంత్రి, వైయస్ జగన్మోహన్ రెడ్డిని సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఎయిర్ పోర్ట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పుష్పగుచ్చాలు అందజేసి మర్యాద పూర్వ కంగా కలిశారు.



## పలు శుభకార్యాలకు హాజరైన గుండుమల..



రొళ్ల, మేజర్ న్యూస్: రొళ్ళ మండలం హనుమంతునపల్లి ఉపాధ్యాయుడు తిమ్మప్ప కుమారుడు దినేష్ కుమార్ భవ్య వారి వివాహము మదుగిరి పట్టణంలో కుంచిటిగా సముదాయ భవనంలో జరిగిన వివాహానికి మడకశిర నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. అనంతరం అగలి మండలం హల్లికెర గ్రామానికీ చెందిన నాగరాజు కుమరుడు వివాహం మధుగిరి కే ఈ బి ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహానికి, అదేవిధంగా గుడిబండ అమరాపురం మండలం మజి ఎంపిపి ఎస్ హెచ్ రాయుడు మనుమరాలు వివాహము రోల్ల లక్ష్మీ ప్యాలెస్ నందు జరిగిన వివాహానికి ,హాజరై అదేవిధంగా హలుకురు మాజీ సర్పంచ్ ప్రకాష్ కూతురు వివాహము పావగడ పట్టణం ఎస్ఎస్కె సముదాయ భవనంలో జరిగిన వివాహానికి అదేవిధంగా మడకశిర మండలం ఉగ్రేపల్లి నాగరాజు కుమార్తె వివాహము పట్టణంలో ని యాదవ కళ్యాణమండపం నందు జరిగిన వివాహనికి అమరాపురం మండలం వలస గ్రామంలో ఒకటీ వలస అగ్రహారం లో ఒక వివహనికి గృహప్రవశానికి అదే గ్రామంలో ఒక్ ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొని నవ వధు వరులను ఆశీర్వదించారు. వారి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్ధం సభకు వైకాపా శ్రేణుల దుమ్మా..

మడకశిర మేజర్ న్యూస్ : ఆర్బాటంగా ముఖ్యమంత్రి జగన్ చేపట్టిన సిద్దం సభకు నియోజక వర్గం వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు విశేష సంఖ్యలో ఆదివారం తరలి వెళ్ళగా మడకశిరమండలంతిరుమల దేవరపల్లి గ్రామ వాసులు వైకాపా కు చెందిన 25కుటుం బాలు సబకు డుమ్మా కొట్టి టిడిపిలోకి చేరారు. పట్టణంలోని బాలాజీ నగర్ లో వుంటున్న పార్టీ కార్యాలయంలో నియోజక వర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో పార్టీలో చేరారు. ఇందులో భాగంగానే అమీదాలగొంది పంచాయితీ టిడి పల్లి గ్రామానికి చెందిన వైకాపా కు చెందిన గిరిపుత్రులు, పుత్రికలు లక్ష్మి, గాయత్రి, గంగమ్మ, రత్నమ్మ రంగమ్మ, లక్ష్మి, కె బి లక్ష్మీబాయి, శ్యామల భాయ్, నాగరాజు నాయక్, ఆకాష్ నాయక్, రాజు నాయక్, గోవింద నాయక్, నాగరాజప్ప, తదితర 25 కుటుంబాలు వైయస్సార్ పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ పిరాయించి వచ్చిన వారిని నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పసుపు కండువ కప్పుకొన్న మహిళలు మాట్లాడుతు జగన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీలను నెరవేర్చు లేదని పేర్కొన్నారు. నవరత్నాలు వట్టి బూటకమని వైసీపీ పార్టీలో



ప్రజలకు న్యాయం జరగకపోవడం, యువతకు భవిత లేకపోవడంతో విజన్ వున్న నేత చంద్రబాబు పాలన తీరుకు, గతంలో ఆయన ప్రజలకు చేకూర్చిన సంక్షే పథకాలు పై ఆత్మపరిశీలన చేసుకొని నియోజక వర్గంలో గుండుమల తిప్పేస్వామి నాయకత్వంలో సగర్వంగా జీవించగలమ్మ ధీమాతోనే తెలుగుదేశం పార్టీ లో చేరామన్నారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కోట్ల రంగే గౌడ్, జిల్లా బీసీఎల్ కార్యదర్శి టీడీపల్లి గిరి, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేంద్ర నారాయణ నరసింహప్ప వంగే నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపితోనే ముస్లింల అభివృద్ధి, సంక్షేమం

**– పరిటాల శ్రీరామ్ సమక్షంలో చేరికలు**

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో వెనుకబడ్డ ముస్లిం మైనార్టీల సమగ్ర అభివృద్ధికి తెలుగు దేశం పార్టీ పాటు పడిందని, అలాగే గతంలో ధర్మవరం నియోజకవర్గంలో నెలకొని ఉన్న భూస్వా మ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరా టాలు సలిపిన పరిటాల కుటుంబానికి పలువురు ముస్లింలు బాసటగా నిలిచారని ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. తమ కుటుంబానికి ముస్లిం సామాజిక వర్గానికి విడదీయలేని అనుబంధం ఉందని, అలాగే తెలుగుదేశం పార్టీకి ముస్లింలకు మధ్య అవినాభావ సంబంధం ఉంద న్నారు. ఆదివారం మండల కేంద్రంలోని షాదీ మహల్ నందు నిర్వ హించిన మైనార్టీ ముస్లింల ఆత్మీయ సమావేశానికి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. రాష్ట్రంలో అన్ని రంగా లలో వెనుకబడ్డ మైనార్టీ ముస్లింల పురోభివృద్ధి కోసం దేశంలోనే ప్రథమంగా వారి ఆర్థిక అభివృద్ధి కోసం మైనార్టీ కార్పొరేషన్ను తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా జీవనోపాధిక అవసరమైన శిక్షణ ఆర్థిక సాయం అందించి వారి పురోభివృద్ధికి బాటలు వేయడం జరిగిందన్నారు. ముస్లిం సామాజిక వర్గా అభివృద్ధి కోసం ముస్లిం నిరుపేద ఆడపిల్లల వివాహం కోసం దుల్హన్ పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేశారన్నారు. వారి పిల్లల ఉన్నత విద్యాభ్యాసానికి చేతోడుగా నిలవడం, హజ్ యాత్రకు వెళ్లే వారికి ఆర్థిక సాయం, ముస్లింల అవసరాల నిమిత్తం హజ్ భవన నిర్మాణం, మసీదుల నిర్మాణం అభివృద్ధికి మసీదులలో ప్రార్థనలు నిర్వహించి ఇమామ్లకు గౌరవేతనం మంజూరు వంటి ఎన్నో పథకా లను, రంజాన్ మాసం లో నిరుపేదలందరూ సంతోషంగా పండగ చేసుకోవడానికి రంజాన్ తోఫా, వంటి ఎన్నో పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. వైకాపా అధికారంలోకి రాగానే ముస్లింలకు అందు తున్న సంక్షేమ పథకా ల అమలుపై నిర్లక్ష్యం వహించిందన్నారు. వారికి అందుతున్న 13 పథకాలను రద్దు చేయడం జరిగింద న్నారు. ప్రభుత్వ పాలనను ప్రశ్నించిన నిరుపేద ముస్లిం కుటుంబం పై వైకాపా నాయకులు కక్ష కట్టి వేధించడంతో ఆ కుటుంబ సభ్యులు ఆత్మహత్యలు చేసుకు న్నారన్నారు. తమ బిడ్డ కన్నా వేద ముస్లిం కుటుంబానికి చెందిన బాలిక చదువులో ప్రతిభ చూపుతోం దంటూ వేధించడంతో ఆ బాలిక ఆత్మహత్య చేసుకుందన్నారు. అనేక రకాలుగా ము స్లింలపై వేధింపులు చేస్తున్నారన్నారు. మండల కేంద్రంలో ముస్లింలు తమ అంతిమయాత్ర నిర్వహిం చుకొని ఖబర్స్తాన్ కు చెందిన నాలుగు ఎకరాల భూమిని స్థానిక వైకాపా నాయకులు ఆక్రమించుకొని పలువురు పేరిట పట్టాలు చేసుకున్నారని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పట్టాలను రద్దుచేసి ముస్లిం సామాజిక వర్గానికి అందిస్తామన్నారు. వాటి పరిరక్షణ నిమిత్తం ప్రహరీ ఏర్పాటు చేస్తామ న్నారు. ఇస్లాం అంటే జీవన విధానం అని మంచికి అండగా చెడుకు వ్యతిరేకంగా నిలిచే సాంప్రదాయం అన్నారు. వారి అభివృద్ధికి మంచి చేసిన తెలుగుదేశం పార్టీకి అండగా నిలచి రాష్ట్ర ప్రజలకు చెడు చేస్తున్న వైకాపా పార్టీకి వ్యతిరేకంగా వారు నిలవాలన్నారు. ము స్లిం మైనార్టీల సామా జిక భద్రత, పురోభి వృద్ధి కోసం తెలుగు దేశం పార్టీ ఎల్లవేళలా తోడుగా ఉంటుం దన్నారు. భూస్వామి విధానాలకు వ్యతిరే కంగా పరిటాల శ్రీరాములు, పరిటాల రవి చేసిన పోరాటా లకు ముస్లింలు తోడుగా నిలచి ఎంతో సాయం అందించారని వారి సేవలకు ఎల్లవేళలా కృతజ్ఞతగా ఉంటానన్నారు. మండల కేంద్రంలో నెలకొన్న నీటి ఎద్దడి నివారణ కోసం సమీపంలో రిజర్వా యర్ నుండి ప్రత్యేక పైప్లైన్ ద్వారా తాగునీరు నిరంతరం అందించే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన సుమారు 161 ముస్లిం కుటుంబాలు తెలుగు దేశం పార్టీ సభ్యత్వం స్వీకరించగా వారికి పార్టీ కండువాలు వేసి పరిటాల శ్రీరామ్ స్వాగతించారు. అనంతరం ఒకటో వార్డులో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మనోహర్ ఆధ్వ ర్యంలో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మే ళనాన్ని నిర్వహించగా రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి రమేష్ బాబు, తుమ్మల నాయుడు, తుమ్మల సూరి, అమీర్ భాష, ఆనంద్, నాగుర్ హుస్సేన్, రహీం భాష, రాళ్లపల్లి షరీఫ్, బీబీ సులేమాన్ పలువురు ముస్లిం నాయకులు కొట్టాల మురళి రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.




జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


## రొళ్ల టీడీపీ అనుబంధ సంఘాల కమిటీ నియామకం..

రొళ్ల, మేజర్ న్యూస్ : మండలం తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల కమిటీని ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం బాలాజీ నగర్లో విడుదల చేశారు. బీసీ సెల్ మండల అధ్యక్షులుగా బి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఈ ఎం నాగరాజు, తెలుగు యువత అధ్యక్షులుగా ఉమేష్, ప్రధాన కార్యదర్శిగా కేబి రాజన్న, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులుగా చంద్రరాజు, ప్రధాన కార్యదర్శిగా శాంతరాజు, టి ఎన్ టి యు సి అధ్యక్షులుగా దొడ్డలింగప్ప, ప్రధాన కార్యదర్శిగా రామన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నరసింహమూర్తి, ప్రధాన కార్యదర్శిగా మంజు నాథ, ఎస్టి సెల్ అధ్యక్షులుగా హనుమంత నాయక్, ప్రధాన కార్య దర్శిగా మంజు నాయక్, తెలుగు మహిళ అధ్యక్షురాలుగా రత్నమ్మ, ప్రధాన కార్యదర్శిగా కమలమ్మ తెలుగు రైతు అధ్యక్షులుగా లక్ష్మీపతి, కెంపరాజు, అధ్యక్షులుగా మహమ్మద్ రఫీక్, ప్రధాన కార్యదర్శిగా ఇస్మాయిల్ సాబ్ లను ఎంపిక చేయడం జరిగిందని నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి తెలియజేశారు.

## ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్లో అనంత విద్యార్థుల ప్రతిభ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : శ్రీలంకలో జరిగిన 2024 ఓపెన్ ఇంటర్నేషనల్ కరెటె ఛాంపియన్ షిప్ లో అనంతపురం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. శ్రీలంక వర్సెస్ ఇండియా మ్యాచ్ లో అనంతపురం కు చెందిన విద్యార్థులు లోహిత్ గౌడ్, బి సుదీప్, దీక్షిత, జస్విన్, త్రిలోక్ లు మొదటి స్థానం సాధించారని కరెటె మాస్టర్ మంజునాథ్ ఆచారి తెలిపారు.



## భారత చైతన్య యోజన నూతన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

**– అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఫ్లెక్సీకి పాలాభిషేకం**



తాడిపత్రి మేజర్ న్యూస్: భారత చైతన్య యోజన పార్టీ కార్యాలయం తాడపత్రి పట్టణంలోని పుట్లూరు రోడ్ నందు నియోజకవర్గ ఇన్చార్జ్ డాకరాజు ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభోత్సవం ఘనంగా జరిపారు. ఈ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సత్య సాయి జిల్లా ఇన్చార్జ్ బాల రామాంజనేయులు, జిల్లా సమన్వయ సారధి సురేష్, మానవ హక్కుల జాతీయ చైర్మన్ రామాంజనమ్మ హాజరయ్యారు. అనంతరం రిబ్బన్ కటింగ్ చేసి పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యకర్తలతో కలిసి అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డాకరాజు మాట్లాడుతూ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ నాయకత్వంలో ఆత్మగౌరవానికి, అభివృద్ధికి, అవినీతిపై పోరాటానికి, ప్రజా ఉద్యమానికి నినాదమైన సామాన్యుడి గొంతు గా మారినదే మన భారత చైతన్య యోజన పార్టీ అన్నారు.పార్టీ అధ్యక్షులు నినాదం సామాన్యులే పాలకులు, ప్రజలే భాగస్వాములు, యువకులే సంస్కర్తలు, రైతులే నిర్మాతలు, మహిళలే నిర్ణేతలు అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిసివై పార్టీ 175 ఎమ్మెల్యే స్థానాల్లో, 25 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తుందని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిసివై పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించాలని ఆయన ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్,గురు సురేష్ యాదవ్, సురేంద్ర యాదవ్, బాల హరి యాదవ్, పెద్దిరాజు యాదవ్, పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్‌కు 67 మంది విద్యార్థులు గైర్హాజరు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు 31 కేంద్రాలలో ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించినట్లు ఇంటర్మీడియట్ పరీక్షల విభాగం జిల్లా కన్వీనర్ వెంకటరమణ నాయక్ తెలిపారు. ఉదయం జరిగిన జరిగిన ప్రాక్టికల్స్ పరీక్షలలో మొత్తం 1468 మంది విద్యార్థులకు గాను 1417 ఉంది హాజరు కాగా 51 మంది గైరాజహారు అయ్యారని తెలిపారు. మధ్యాహ్నం జరిగిన ప్రాక్టికల్స్ పరీక్షలకు 1292 మంది విద్యార్థులకు గాను 1271 విద్యార్థులు హాజరుకాగా 21 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఆయన తెలిపారు. మొత్తం 16 కేంద్రాలలో పరీక్షల విభాగం సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన డిఐజి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని రాప్తాడు లో ఆదివారం నిర్వహించిన సిద్ధం సభకు హాజరయ్యేదుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని అనంతపురం రేంజ్ డీఐజీ ఆర్ ఎన్ అమ్మిరెడ్డి ఆదివారం ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. రాప్తాడు సిద్ధం సభలో పోలీసుల విధులు అత్యంత కీలకమని గత మూడు రోజుల నుంచి పెద్ద ఎత్తున పర్యటన నిర్వహించి సభా ప్రాంగణ ఏర్పాట్లు పోలీసులకు సూచనలు చేస్తూ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నారు. ఎప్పటికప్పుడు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురా జన్‌కు పకడ్బందీ చర్య లు తీసుకోవాలని ఆదేశా లు జారీ చేశారు. ఎప్పటి కప్పుడు పరిస్థితిని సమీక్షించి సూచనలు చేశారు. ముఖ్య మంత్రి జిల్లాకు విచ్చేస్తున్న నేపథ్యంలో ఆయన పరిస్థితిని సమీక్షిం చారు. పోలీసు ఉన్నతాధికారు లతో ప్రత్యేక సమావేశాలను నిర్వహించారు.



## మంత్రి రోజాను కలిసిన వక్కలిగ రాష్ట్ర కార్పోరేషన్ ఛైర్‌పర్సన్

రొళ్ల, మేజర్ న్యూస్ : రాష్ట్ర మంత్రి రోజాను ఆదివారం రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్ పర్సన్ నళిని రంగేగౌడ్ కలిశారు. రాప్తాడులో జరిగిన సిద్ధం సభలో మంత్రి రోజా ను నళిని ప్రత్యేకంగా కలిశారు. మాజీ మంత్రి హెచ్‌బి నరసయ్య గౌడ్ కూతురు నళిని ప్రస్తుతం కుంచిటి వక్కలిగా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా ప్రస్తుతం కొనసాగుతున్నారు. అయితే మహిళలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యత కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



# రాప్తాడులో సిద్ధం!

## బహిరంగ సభ దృశ్యమాలిక

















# పేద ప్రజలకు వైద్యం చేయడంలో సంతృప్తి ఉంది

**- క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి)**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు సేవ చేయడంలోనే ఎంతో సంతృప్తి ఉందని క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు, అధ్యక్షులు బివి. రమణ, కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని తొగటవీధిలో శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణ ముందు, శ్రీ చౌడేశ్వరి దేవి దేవాలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో 96వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును నిర్వహించారు. అనంతరం దాసరి వెంకటేశులు, బివి. రమణ, సిరివెళ్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతినెల ఈ శిబిరాన్ని దాతల సహాయ సహకారాలతో నిర్వర్తిస్తున్నందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ శిబిరానికి నాడు దాతలుగా కీర్తిశేషులు వేల్పుల వెంకటమ్మ, కీర్తిశేషులు వేల్పుల భూసప్ప జ్ఞాపకార్థం వీరి కుమారుడు వేల్పుల వెంకటేష్ అండ్ సన్స్ వారు వ్యవహరించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తొలుత దాతల పేరిటన ఆలయంలో అర్చకులు అర్చకులు ద్వారా ప్రత్యేక పూజలను నిర్వహించి, సన్మానించారు. తదుపరి శిబిరంలో ప్రముఖ వైద్యులు వెంకటేశ్వర్లు (చిన్నపిల్లల వైద్య నిపుణులు), డివి జై దీప్ నేత (గ్యాస్ట్రో అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్) ల ద్వారా వైద్య చికిత్సలతో పాటు అనారోగ్య సమస్యల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు కూడా వివరించడం జరిగిందని తెలిపారు. తదుపరి దాతల చేతులు మీదుగా శిబిరములో పాల్గొన్న రోగులకు ఒక నెలకు సరిపడు మందులను దాతల చేతుల మీదుగా అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 270 మంది రోగులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ప్రతినెల 150 మందికి కమిటీ తరఫున ఒక్కొక్కరికి 200 రూపాయలు పెన్షన్ కూడా అందజేయడం జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా ప్రతి సంవత్సరము జూలై నెలలో అమ్మవారి జయంతి రోజున పేద విద్యార్థులకు 15 మందికి 2000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని కూడా అందజేస్తున్నామని తెలిపారు. దాతల సహాయ సహకారం వల్ల ఇంతటి మహత్తర కార్యాన్ని తాము నిర్వర్తిస్తున్నందునామని, ఈ శిబిరానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన అందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బండి నాగరాజు, డాక్టర్ వినయ్ కుమార్, ఉపాధ్యక్షులు కాచర్ల నారాయణస్వామి, మామిళ్ల అశోక్ నారాయణ, పెద్దకోట్ల విజయ్, పెద్దకోట్ల భాస్కర్, రిటైర్డ్ లెక్చరర్ సోమశేఖర్, దాసరి సేవానంద్, గుద్దుటి ఆదినారాయణ, శ్రీరామ్, ఆలయ మేనేజర్ శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన 58వ కళ్యాణ మహోత్సవం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మార్కెట్ వీధి లోగల శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో ఈ నెల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు శ్రీ బద్రావతి భావన రుషి ఇంద్రుల వారి 58వ కళ్యాణ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా భక్తాదుల నడుమ నిర్వహించుకుంటున్నారు. ఈ వేడుకల కార్యక్రమం శ్రీ పద్మశాలయ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు జక్కా చిన్న సింగరయ్య, ఉపాధ్యక్షులు జింక రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి జింక చిన్నప్ప, కోశాధికారి పోరాల్ల పుల్లయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జక్కా చిన్న సింగరయ్యా మాట్లాడుతూ మొదటిరోజు ఆదివారం ఉదయం 6 గంటలకే గోపూజ, మహాగణపతి పూజ రుత్వికరణం, కంకణ ధారణ, అత్యధిక కార్యక్రమాలు అర్చకులు శ్రీవత్స నిర్వహించారు. తదుపరి బిందెసేవ గంగ పూజా కార్యక్రమం జరిగిందన్నారు. బిందెసేవ ఉభయ దాతలకు పేరిటన ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. తదుపరి సాయంత్రం ధ్వజారోహణ, వస్త్ర అలంకరణ, అష్టోత్తర కార్యక్రమాలు వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు చేశారు. ఈ వేడుకలను తిలకించడానికి పద్మశాలియ కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను పొందారు. చివరిగా సాయంత్రం శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ, భార్య కమలా బాలాజీ శిష్య బృందంతో భరతనాట్య ప్రదర్శన చేసిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బోడగల శంకర, సమన్వయ కమిటీ సభ్యుడు అండ్ గౌరవ అధ్యక్షులు గుంటుమల్ల నారాయణ, ఆర్వేటి లక్ష్మీకాంతం, నాగమల్లి వెంకటస్వామి, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, కార్యనిర్వాహక సభ్యులు, ప్రచార కార్యదర్శులు, డైరెక్టర్లతో పాటు అత్యధిక సంఖ్యలో భక్తజన బృందం పాల్గొన్నారు.

# రైతుల గోడును పట్టించుకోని ప్రభుత్వాన్ని గద్దెదింపాల్సిందే

**-నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి**



**మడకశిర మేజర్ న్యూస్** రైతుల కోడూను పట్టించుకోనిపాలక జగన్ సర్కార్ గద్దె దిగిపోవా ల్సిందేనని మడకశిర నియోజకవర్గం గుండుమల తిప్పేస్వామి ఆదివారం సాయంత్రం డిమాండ్ చేశారు.పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూమడకశిర ప్రాంతంలో ఈ సంవత్సరం వర్షం భావం కారణంగా రైతులు పంటలు, ఉద్యాన పంటలు ఎండి రైతులు తీవ్రంగా నష్టపోయాయని పేర్కొతన్నారు.ఈతతంగం అనాదికాలంగా జరుగుతూ వస్తుందని ముఖ్యంగా కేవలం ఈ ప్రాంత రైతులు వాచ్చదారితోనే ఆధారపడిమరో ప్రత్యామ్నాయ మార్గం లేక వ్యవసాయంపై సాగు చేసుకుంటూ జీవనాధారం సాగించుకుంటూ వస్తున్నారన్నారు. ఇదిలా ఉండగా పట్టు రైతులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన ఇన్సెంటివ్ ను 2019 నుండి ఇప్పటి వరకు చెల్లించకుండా కాలయాపన చేస్తోందని విమర్శిస్తూ అన్నదాతలపై కక్షసాధింపు సాధిస్తోందని దుయ్య పట్టారు. ఈ నేపత్యంలోనే రైతన్నలు ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచెందుకు గత నెలలో హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్ దగ్గర సంఘటితంగా రైతులంతా కలిసి రిలే నిరాహార దీక్షలు కూడా చేశారని గుర్తు చేసారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించకపోగా ఈ రోజు అనంతపురం సమీపంలో సిద్దం సభకు వస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తాము పడుతున్న కష్టాలను పరిష్కరించుకోవడం కోసం నిరసన తెలియజేయడానికి పుట్టపర్తి విమానాశ్రయం వద్ద శాంతియుతంగా ప్రాథమిక హక్కుగా నిరసన తెలియజేస్తున్న రైతులను అన్యాయంగా అరెస్టు చేసి బుక్కపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించడం ప్రభుత్వ దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారురు. ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యను మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తూందని తెలిపారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులను అరెస్ట్ చేయడం చాలా దారుణం అన్నారు .అలాగే వెంటనే హంద్రీనీవా జలాలను మడకశిరకు నీటిని తరలించి రైతన్నల నీటికోరతతో సాగు కష్టాలను గట్టెక్కించాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టు రైతుల ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వంన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మడకశిర మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో ప్రతి హామీని నెరవేరుస్తాం

**-ఇంటింటా టిడిపి కార్యక్రమంలో నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్.** టిడిపి ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం ప్రతి హామీని నెరవేర్చే బాధ్యతను తీసుకుంటామని పట్టణ టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఎనిమిదో వార్డులో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కమతం కాటమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి టిడిపి తోనే సాధ్యమని అందుకోసం వచ్చే ఎన్నికలలో బంపర్ మెజార్టీతో గెలిపించి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వ్యవస్థలు కుంటుపడ్డాయని దీనివల్ల రాష్ట్రం అప్పుల పాలు అయిందన్నారు. సైకో జగన్ రాష్ట్రాన్ని నిలువునా దోచేశాడని దీంతో లక్షల కోట్లు అప్పులు మన నెత్తిన పడ్డాయి అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు తోనే ఆర్థిక ప్రగతి సాధ్యమన్నారు. చేనేత వ్యవస్థను ఆదుకోకపోవడం వల్ల చేనేత కార్మికులు వృత్తులు వదిలి ఇతర వృత్తులు వైపు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం ఒక చేత్తో ఇచ్చినట్లు ఇచ్చి మరో చేత్తో ఇచ్చిన వాటికి పదింతలు వెనక్కి లాక్కుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పరిశే సుధాకర్, పని కుమార్, భీమనేని ప్రసాద్ నాయుడు, శీలా మూర్తి, గంగారపు రవి,కృష్ణమూర్తి, యశోదమ్మ, దాసరి రమాదేవి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిపల్లి నుండి సిద్ధం సభకు తరలిన వైసిపి నాయకులు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెను కొండ నియోజకవర్గంలోని శెట్టిపల్లి పంచాయతీ నుండి పెనుకొండ సమన్వయకర్త మంత్రి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి సహకారంతో ఆదివారం రాప్తాడులో జరిగే సిద్ధం సభకు శెట్టిపల్లి పంచాయతీ నుండి వైసిపి నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారని జగన్ చేసిన సంక్షేమ పథకాలే 2024లో మళ్లీ ముఖ్యమంత్రి అవడం ఖాయమని రాష్ట్రంలో జగన్ పాలనను ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల సాయిరాం నాయక్, అంజన రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏ నరసింహారెడ్డి, తులసి రామ్, డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధం మహాసభకు బయలుదేరిన వైసీపీ శ్రేణులు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా రాప్తాడు గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు మరియు నాయకులకు దిశా నిర్దేశం చేసేందుకు ఏర్పాటు చేసిన సిద్ధం మహాసభకు ఆదివారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ ఆదేశాల మేరకు పెనుకొండ మండలం దుద్దే బండ పంచాయతీ నుంచి ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, ఇస్లాపురం సింగిల్ విండో అధ్యక్షులు సల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి మరియు దుద్దే బండ సర్పంచ్ గౌతమి శ్రీకాంత్ రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు దుద్దే బండ రాము ఆధ్వర్యంలో దుద్దే బండ పంచాయతీ నుంచి మూడు బస్సులలో వైసిపి నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బాబ్జి రెడ్డి, లింగారెడ్డి, బాబుల్ రెడ్డి, ముకుందా, నాగరాజు, సాయి నాథ్, శివారెడ్డి, శివశంకర్ రెడ్డి, అనిల్ రెడ్డి, రామక్క,సుశీల, మల్లేశ్వరి వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి అమానుషం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ పై వైసీపీ కార్యకర్తలు దాడి చేయడం దుర్మార్గమని ఆత్మకూరు మండలం కన్వీనర్ బోయ శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. ఆయన మాట్లాడుతూ రాప్తాడు లో జరిగిన సిద్ధం బహిరంగ సభ న్యూస్ కవర్ చేస్తున్న కృష్ణ పై వైసిపి నాయకులు వైసిపి గూండాలు విచక్షణారహితంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన వైసీపీ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అన్ని దానముల కన్నా అన్నదానం మిన్న : వైఎన్ఆర్

## - సేవాతత్పరుడు నారాయణ రెడ్డి - తండ్రి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు..

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోటంక గ్రామంలో కొండల లో వెలసిన శ్రీగుం టి కింద సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి మాఘమాస రెండవ ఆది వారం కావడంతో జిల్లా నల్లమూల నుండి వచ్చిన భక్తులకు గార్లదిన్నె క్రీస్తు శేషులు వెంకట్ రెడ్డి రిటైర్డ్ టీచర్ జ్ఞాపకార్థం భార్య వెంకట సుబ్బమ్మ వారి కుమారులు కొండారెడ్డి శ్రీనివాస్ రెడ్డి అనంతపురం మాజీ మార్కెట్ చైర్మన్ వై నారాయణరెడ్డి





చేతుల మీదుగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వై. నారా యణరెడ్డి మాట్లాడు తూ... ఒక స్ఫూర్తిగా నిలిచిన మా నాన్న ఆశయాలు బతికించాలనే తపనతో సేవా కార్యక్రమాలు చేస్తున్న అని ఆయన అన్నారు.

### ఫోటోగ్రాఫర్‌పై దాడిని

# తీవ్రంగా కండిస్తున్నాం



తాడిపత్రి మేజర్ న్యూస్: పత్రికా స్వేచ్ఛను భంగం కలిగిస్తూ భౌతిక దాడులకు దిగడం నీతిమైన చర్య,సాక్షాత్తు ముఖ్యమంత్రి సభలోనే ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం , రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడిని బీజేవైఎం సోషల్ మీడియా కో-కన్వీనర్ పృథ్వీనాథ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు,దాడి చేసిన వారిపై వెంటనే క్రిమినల్ కేస్ నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.